KADILIMCHE VAARTHA Telugu daily

కదిలించే వార్త

తెలుగు దినపత్రిక

TV6 NATIONAL NEWS CHANNEL

బ్యూరో చీఫ్ జోడు రమేష్ కుమార్, కడప జిల్లా, అన్నమయ్య జిల్లా సంపుటి : 11 సంచిక : 232 శనివారం 22 ఆగస్టు 2026 పేజీలు 8 వెల : 05

Published From Kadapa : Circulated at | Ananthapuram | Tirupati | Vishakapatnam | Tadepalligudem | Guntur | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Vijayawada | Ongole | Chittore | Khammam | Hyderabad | Mahabubnagar



# ఏపీ మున్సిపాలిటీల సమూల ప్రక్షాళన



- రూ.40 వేల కోట్లతో బృహత్తర ప్రణాళిక
- 123 పట్టణ స్థానిక సంస్థల్లో రూ.40,743 కోట్లతో భారీ ప్రాజెక్టులు
- రోడ్లు, డ్రైనేజీల కోసం రూ.7,469 కోట్లకు పరిపాలనా అనుమతులు
- పబ్లిక్-ప్రైవేట్ భాగస్వామ్యంతో పనులు

**అమరావతి**

రాష్ట్రంలోని మున్సిపాలిటీల రూపురేఖలు సమూలంగా మార్చేందుకు ప్రభుత్వం బృహత్తర ప్రణాళికలు సిద్ధం చేసింది. స్వర్ణాంధ్ర-2047కు అనుగుణంగా 123 పట్టణ స్థానిక సంస్థల్లో ఏకంగా రూ.40,743 కోట్ల అంచనాతో భారీ ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ కింద రోడ్లు, డ్రైనేజీలు, పార్కులు, సెంట్రల్ మీడియన్లు, వీధిదీపాల ఏర్పాటు కోసం రూ.7,469.46 కోట్లకు పరిపాలనా అనుమతులు మంజూరు చేస్తూ పురపాలక శాఖ తాజాగా - మిగతా3లో



## జంతర్ మంతర్ వద్ద ఉద్రిక్తత

- కుల ఆధారిత రిజర్వేషన్లకు వ్యతిరేకంగా భారీ నిరసనలు
- రంగంలోకి పోలీసులు, కేంద్ర బలగాలు!
- దిల్లీ జంతర్ మంతర్ వద్ద పోటెత్తిన ఆందోళనకారులు
- కుల ప్రాతిపదికన రిజర్వేషన్లకు వ్యతిరేకంగా నిరసనలు
- ముందస్తు చర్యగా పోలీసు, పారామిలిటరీ దళాల భారీ మోహరింపు



## ఉనికి కోసమే జగన్ ఆరాటం !

- గెలుపోటములతో సంబంధం లేకుండా ప్రతి పంచాయతీ, వార్డులో తప్పనిసరిగా నామినేషన్లు వేసి తీరాలని ఆయన పార్టీ శ్రేణులను ఆదేశిస్తున్న తీరు.. పార్టీ బలమైన స్థితిలో ఉండి ఇచ్చే పిలుపులా కాకుండా, కనీస రాజకీయ ఉనికిని కాపాడుకోవడానికి పడుతున్న తాపత్రయంలా కనిపిస్తోందని విశ్లేషకులు భావిస్తున్నారు.
- ఒకవేళ స్థానిక ఎన్నికల బరిలో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులు నిలబడకపోతే, క్షేత్రస్థాయిలో కేడర్ పూర్తిగా నిర్లిప్తతలోకి జారిపోయిందన్న స్పష్టమైన సంకేతం ప్రజల్లోకి వెళ్తుంది.
- అసెంబ్లీలో 11 సీట్లకు పరిమితమైన తర్వాత, పార్టీ ఇంకా సజీవంగానే ఉందని నిరూపించుకోవడానికి చేపట్టే పర్యటనలు, రోడ్‌షోలు, భవిష్యత్ రాజకీయ వ్యూహాలు అన్నీ ఒక్కసారిగా తేలిపోతాయి

**విజయవాడ**

ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహాలు ప్రధాన ప్రతిపక్షమైన వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డిలో ఆందోళనను రేకెత్తిస్తున్నా యి. తాడేపల్లి ప్యాలెస్‌లో నిర్వహిస్తున్న వరుస నియోజకవర్గాల సమీక్షా సమావేశాల్లో కేడర్‌నుద్దేశించి ఆయన చేస్తున్న ప్రసంగాలు - మిగతా3లో



## దేశంలో పెరుగుతున్న స్వైన్ ఫ్లూ..

- కేంద్ర ఆరోగ్య మంత్రి జేపీ నడ్డా సమీక్ష
- జాతీయ స్థాయి సన్నద్ధత, నివారణ చర్యలపై నడ్డా సమీక్ష
- నిరంతర నిఘా, వ్యాధి వ్యాప్తి నిరోధక చర్యలను సమీక్షించిన నడ్డా
- వ్యాధి లక్షణాలున్నవారిని ముందస్తుగా గుర్తించడం కీలకమన్న కేంద్ర మంత్రి

## యువ పారిశ్రామికవేత్తలకు ప్రభుత్వం నుంచి పూర్తి మద్దతు

- అంతరిక్ష రంగంలో ప్రతిభకు, పెట్టుబడులకు భారత్‌ను ప్రపంచ కేంద్రంగా మార్చాలి
- దేశ అంతరిక్ష రంగం గురించి కీలక వ్యాఖ్యలు చేసిన నరేంద్ర మోదీ
- వివిధ రంగాలలో అంతరిక్ష సాంకేతికతల విస్తృత అనువర్తనాలను అన్వేషించాలని స్టార్టప్‌లను కోరిన ప్రధాని
- కొన్ని దేశాలు అంతరిక్ష రంగంలో పెట్టుబడులు పెట్టట్లేదు : మోదీ



## ఈ నెల 29 నుంచి సీడ్ యాక్సెస్ రహదారి మూడో దశ పనులు

- మంత్రి నారాయణ
- ఈ ఆలయం నుంచి రైతులు ప్రారంభించిన పాదయాత్ర విజయవంతంగా జరిగింది
- రాజధాని నిర్మాణంలో భాగంగా ప్రస్తుతం ఇన్నర్ రింగ్ రోడ్డు, రైల్వే లైన్ నిర్మాణంపై దృష్టి సారించాం
- ఆ తర్వాత విమానాశ్రయం నిర్మాణంపై నిర్ణయం తీసుకుంటాం




**అమరావతి**

రాజధానిలో అత్యంత ప్రతిష్టాత్మకమైన సీడ్ యాక్సెస్ రహదారి మూడో దశ పనులను ఈనెల 29 నుంచి ప్రారంభిస్తామని మంత్రి నారాయణ చెప్పారు. గుంటూరు జిల్లా తుళ్లూరులోని శ్రీరామలింగేశ్వర స్వామి, శ్రీబాలకోటేశ్వర స్వామి ఆలయ పునఃప్రతిష్ఠ మహోత్సవంలో మంత్రి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ... ఈ ఆలయం నుంచి రైతులు ప్రారంభించిన పాదయాత్ర - మిగతా3లో



## పార్లమెంట్ స్ట్రీట్ పోలీస్ స్టేషన్ వద్ద రాహుల్ గాంధీ మెరుపు ధర్నా

- వారిపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని డిమాండ్
- ఈ నెల 17న మెయిల్ ద్వారా ఫిర్యాదు చేసినా కనీసం పట్టించుకోలేదన్న రాహుల్
- ఎఫ్ఐఆర్ నమోదు చేసే వరకు తాను ఇక్కడి నుంచి కదిలేది లేదని వెల్లడి

## ఎంపీ అవినాష్‌రెడ్డి నివాసంలో ఈడీ సోదాలు

- రూ.24 లక్షల నగదు సీజ్
- వివేక హత్యకు ముందు చేతులు మారిన రూ.40 కోట్లు
- గంగిరెడ్డి ద్వారా రూ.5 కోట్లు ఇచ్చేలా ఒప్పందం జరిగిందన్న దస్తగిరి
- సునీల్ యాదవ్ నుంచి రూ.కోటి అందినట్లు విచారణలో వెల్లడి




**అమరావతి**

వివేకా హత్య కేసులో ఆర్థిక లావాదేవీలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ దృష్టి పెట్టింది. నిందితుల ఇళ్లలో ఏకకాలంలో ఏడు చోట్ల సోదాలు నిర్వహించింది. ఎంపీ అవినాశ్‌రెడ్డి నివాసాల్లో లెక్కల్లో చూపని 24 లక్షల రూపాయలు అధికారులు స్వాధీనం చేసుకున్నారు. నగదుతో పాటు రెండు లాకర్ల తాళాలు, కీలక దస్త్రాలను తీసుకెళ్లారు. ఏకకాలంలో సోదాలు: వివేకానందరెడ్డి హత్య కేసులో అప్రూవర్ దస్తగిరి ఇచ్చిన వాంగ్మూలం ఆధారంగా ఈడీ రంగంలోకి దిగింది. హత్యకు ముందు రూ. 40 కోట్లు చేతులు మారినట్లు సీబీఐ విచారణలో తేలింది. గంగిరెడ్డి ద్వారా తనకు రూ. 5 కోట్లు ఇచ్చేలా ఒప్పందం జరిగిందని దస్తగిరి చెప్పినట్లు తెలిసింది. సునీల్ యాదవ్ నుంచి అందిన కోటి రూపాయల్లో, 75 లక్షలు తన మిత్రుడు సయ్యద్ మున్నా వద్ద ఉంచినట్లు సీబీఐ విచారణలో అంగీకరించారు. సయ్యద్ మున్నా లాకర్ల నుంచి సీబీఐ అధికారులు రూ. 46.7 లక్షల నగదు, లెక్కల్లో లేని ఆభరణాలు స్వాధీనం చేసుకున్నారు. - మిగతా3లో

# ఉనికి' కోసమే జగన్ ఆరాటం !


-మొదటిపేజీ తరువాయి

దీనిని స్పష్టం చేస్తున్నాయి. గెలుపోటములతో సంబంధం లేకుండా ప్రతి పంచాయతీ, వార్డులో తప్పనిసరిగా నామినేషన్లు వేసి తీరాలని ఆయన పార్టీ శ్రేణులను ఆదేశిస్తున్న తీరు.. పార్టీ బలమైన స్థితిలో ఉండి ఇచ్చే పిలుపులా కాకుండా, కనీస రాజకీయ ఉనికిని కాపాడుకోవడానికి పడుతున్న తాపత్రయంలా కనిపిస్తోందని విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ ఒత్తిడి వెనుక బలమైన రాజకీయ భయం దాగి ఉంది. ఒకవేళ స్థానిక ఎన్నికల బరిలో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులు నిలబడకపోతే, క్షేత్రస్థాయిలో కేడర్ పూర్తిగా నిర్లిప్తతలోకి జారిపోయిందన్న స్పష్టమైన సంకేతం ప్రజల్లోకి వెళ్తుంది. అసెంబ్లీలో 11 సీట్లకు పరిమితమైన తర్వాత, పార్టీ ఇంకా సజీవంగానే ఉందని నిరూపించుకోవడానికి చేపట్టే పర్యటనలు, రోడ్‌షోలు, భవిష్యత్ రాజకీయ వ్యూహాలు అన్నీ ఒక్కసారిగా తేలిపోతాయి. ఎన్నికల్లో పోటీ లేకపోవడం వల్ల ప్రత్యర్థి పక్షాలకు ఏకగ్రీవాలు దక్కితే, అది పార్టీ నైతిక స్థైర్యాన్ని పూర్తిగా దెబ్బతీస్తుందనే భయంతోనే ఓడిపోయినా పర్వాలేదు.. బరిలో నిలబడండి అనే నినాదాన్ని ఆయన ముందుకు తెస్తున్నారు. అయితే క్షేత్రస్థాయిలో పార్టీ కార్యకర్తల మానసిక స్థితి పూర్తిగా భిన్నంగా ఉంది. ఐదేళ్ల అధికార కాలంలో సంక్షేమ పథకాల బటన్ల పంపిణీకి ఇచ్చిన ప్రాధాన్యత పార్టీకి అండగా నిలిచిన ద్వితీయ శ్రేణి నాయకులకు, సాధారణ కార్యకర్తలకు దక్కలేదనే అసంతృప్తి వారిలో బలంగా ఉంది. పాలనా వ్యవహారాల్లో అక్రమాలు, దందాల ఆరోపణలు ఎదుర్కొన్న పెద్దలు ఇప్పుడు సురక్షితంగా ఇళ్లకే పరిమితం కాగా, క్షేత్రస్థాయిలో ప్రత్యర్థుల నుంచి వచ్చే రాజకీయ ఒత్తిళ్లను, కేసులను తామే భరించాల్సి వస్తోందని కేడర్ ఆందోళన చెందుతోంది. గతంలో పనులకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న బిల్లులు రాకపోవడం, కొత్తగా సొంత జేబుల నుంచి లక్షలు ఖర్చుపెట్టి పోటీ చేసే ఆర్థిక స్తోమత లేకపోవడం కేడర్‌ను వెనుకడుగు వేసేలా చేస్తోంది. గ్రామస్థాయిలో ప్రత్యర్థులతో ఘర్షణ పడి ఆస్తులు, వ్యాపారాలను నష్టపోవడం కన్నా.. స్థానికంగా సర్దుబాటు రాజకీయాలు చేసుకోవడం లేదా మౌనంగా ఉండటమే మేలనే భావన వైఎస్సార్‌సీపీ శ్రేణుల్లో పెరుగుతోంది. క్షేత్రస్థాయిలో నాయకత్వం నుంచి ఎలాంటి రక్షణ భరోసా లభించనప్పుడు, కేవలం పార్టీ పరువు కాపాడటం కోసం తాము బలిపశువులం కాలేమనే చర్చ గ్రామాల్లో జరుగుతోంది. కార్యకర్తల్లోని ఈ నైరాశ్యాన్ని గుర్తించినందువల్లే జగన్ వారిని ప్రత్యేకంగా పిలిపించి బతిమాలుకోవాల్సిన పరిస్థితి తలెత్తిందని రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. అగ్రనాయకత్వం తన ఉనికిని చాటుకోవడానికి చూస్తున్న ఈ ప్రయత్నాలు క్షేత్రస్థాయి వాస్తవ పరిస్థితులకు పొంతన లేకుండా ఉన్నాయి

**ఏకగ్రీవం అనుకోవద్దు..**

స్థానిక సంస్థల ఎన్నికలకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులను సమాయత్తం చేసేలా ఆ పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి రంగంలోకి దిగారు. రాష్ట్రంలో అన్ని స్థానాలకు పోటీచేయాలని, ఏ ఒక్క స్థానం ఏకగ్రీవం కాకూడదని ఇప్పటికే నియోజకవర్గ ఇంచార్జులకు ఆదేశాలిచ్చిన జగన్ రెడ్డి తాజాగా రాజమండ్రి రూరల్ నియోజకవర్గ కార్యకర్తల సమావేశంలో కీలక వ్యాఖ్యలు చేశారు. కొద్దిరోజుల్లో నిర్వహించే స్థానిక ఎన్నికల్లో విజయం కోసం వెన్నుపోటు పార్టీ అధ్యక్షుడు చంద్రబాబు పోలీసులను ప్రయోగిస్తారని, వారిని ఎదుర్కొని యుద్ధం చేయడానికి సిద్దంగా ఉండాలని పిలుపునిచ్చారుప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత ఉందని భావిస్తున్న ఆయన పార్టీ కేడర్ యుద్ధానికి సిద్దంగా ఉండాలని పిలుపునివ్వడం ద్వారా ఎన్నికల్లో రాజీ లేని పోరాటం చేస్తామని సంకేతాలు పంపుతున్నారని అంటున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు అవుతున్నా, ఎన్నికల హామీలు అమలు చేయడం లేదని, ఈ కారణంగా స్థానిక ఎన్నికల్లో ప్రజలు తమ పార్టీకి ఓటేస్తారని జగన్ రెడ్డి భావిస్తున్నట్లు చెబుతున్నారు కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు, క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై జగన్ సుదీర్ఘంగా చర్చించారు. స్థానిక సంస్థల ఎన్నికలను సవాలుగా తీసుకోవాలని ఆయన కార్యకర్తలకు సూచించారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న కుట్రలను, ప్రజా వ్యతిరేక చర్యలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని, అదే సమయంలో గతంలో తమ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను గుర్తు చేయాలని పిలుపునిచ్చారు. "పార్టీకి కార్యకర్తలే వెన్నెముక. రానున్న స్థానిక ఎన్నికల్లో సత్తా చాటేందుకు ప్రతి ఒక్కరూ సమన్వయంతో పని చేయాలి. కూటమి ప్రభుత్వం సాగిస్తున్న ప్రజా వ్యతిరేక పాలనను ఎండగడుతూ, క్షేత్రస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయాలి" అని స్పష్టం చేశారు. నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా ఉండి, యుద్ధప్రాతిపదికన ఎన్నికలకు సిద్ధం కావాలని ఆయన దిశానిర్దేశం చేశారు. ఏడాదిలో పాదయాత్ర రాజమండ్రి రూరల్ నియోజకవర్గ కార్యకర్తల సమావేశంలో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి మరోసారి తన పాదయాత్రపై ప్రకటన చేశారు. ఏడాది తర్వాత తాను పాదయాత్ర చేస్తానని, ఎన్నికల వరకు ప్రజల్లోనే ఉంటానని స్పష్టం చేశారు. ఎన్నికల తర్వాత వైసీపీనే అధికారంలోకి వస్తుందని కార్యకర్తలకు భరోసా ఇచ్చారు. ప్రభుత్వంపై ప్రజా వ్యతిరేకత తీవ్రంగా ఉందని, అయితే స్థానిక ఎన్నికల్లో అది కనిపించకుండా ఉండేందుకు పోలీసులను వాడుకుంటారని ఆరోపించారు. ప్రభుత్వాన్ని ఎదుర్కొనేందుకు ప్రతి ఒక్కరూ యుద్ధం చేయడానికి సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.

# పొలిటికల్ ఆడిటింగ్ పూర్తి ?
# విజయసాయిరెడ్డి పార్టీ టార్గెట్ ఇదే !



**నెల్లూరు :** రాజకీయ సన్యాసం తీసుకుంటున్నట్లు ప్రకటించి రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేసిన మాజీ ఎంపీ వి.విజయసాయిరెడ్డి.. ఇప్పుడు అనూహ్యంగా తిరుమల శ్రీవారి సాక్షిగా సరికొత్త రాజకీయ పార్టీ ఏర్పాటును ప్రకటించారు. ఈ నెలలోనే విజయవాడ వేదికగా పార్టీ పేరు, జెండా, విధివిధానాల రోడ్‌మ్యాప్‌ను ప్రకటిస్తానని ఆయన వెల్లడించారు.రాజకీయ సన్యాసం తీసుకుంటున్నట్లు ప్రకటించి రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేసిన మాజీ ఎంపీ వి.విజయసాయిరెడ్డి.. ఇప్పుడు అనూహ్యంగా తిరుమల శ్రీవారి సాక్షిగా సరికొత్త రాజకీయ పార్టీ ఏర్పాటును ప్రకటించారు. ఈ నెలలోనే విజయవాడ వేదికగా పార్టీ పేరు, జెండా, విధివిధానాల రోడ్‌మ్యాప్‌ను ప్రకటిస్తానని ఆయన వెల్లడించారు. అయితే, వైఎస్సార్‌సీపీలో నంబర్ టూగా చక్రం తిప్పి, దేశంలోనే అగ్రశ్రేణి ఆడిటింగ్ మాస్టర్‌గా పేరొందిన విజయసాయిరెడ్డి.. కేవలం ప్రజాసేవ కోసమే కొత్త దుకాణం తెరుస్తున్నారంటే ఎవరూ నమ్మే పరిస్థితి లేదు. రాజకీయాల్లో సొంత పార్టీ నడపడం అంటే ఆర్థికంగా భారీ వ్యయంతో కూడుకున్న వ్యవహారమని తెలిసినా ఆయన ఈ అడుగు వేస్తున్నారంటే, ఆ పెట్టుబడి వెనుక అంతకుమించిన భారీ ప్రయోజనాలు, సరికొత్త లెక్కలు దాగి ఉన్నాయని స్పష్టమవుతోంది. ఈ సరికొత్త రాజకీయ ప్రయోగం వెనుక ప్రధానంగా వినిపిస్తున్న వాదన వ్యక్తిగత, వ్యాపార రక్షణ కవచం . గత ఐదేళ్ల పాలనలో విశాఖపట్నం భూముల వ్యవహారాలు, దసపల్లా భూ వివాదాలు, లిక్కర్ లావాదేవీలు, అనేక ఆస్తుల క్రయవిక్రయాల్లో ఆయనపై లెక్కలేనన్ని తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పాత ఫైళ్లు తిరగదోడే ప్రమాదం ఉండటం, మరోవైపు సీబీఐ, ఈడీ అక్రమాస్తుల కేసుల విచారణలు కొనసాగుతుండటంతో.. కేవలం సాధారణ పౌరుడిగా ఉంటే చట్టపరమైన ఉచ్చు బిగుస్తుందన్న భయం ఆయనను వెంటాడుతోందన్న ప్రచారం ఉంది. రేపు ఏ విచారణ సంస్థ దర్యాప్తు చేపట్టినా, రాజకీయ కక్షసాధింపు , కొత్త పార్టీ పెట్టినందుకే వేధింపులు అనే ముద్ర వేసి ప్రజాక్షేత్రంలో సానుభూతి పొందడానికి ఒక రాజకీయ పార్టీ హోదాను రక్షణ కవచంగా వాడుకోవాలన్నదే ఆయన మొదటి వ్యూహం కావొచ్చు.మరో బలమైన రాజకీయ కోణం బీజేపీ పెద్దల గేమ్ ప్లాన్ . ఢిల్లీలోని కమలనాథులతో విజయసాయిరెడ్డికి ఉన్న బలమైన సంబంధాలు అందరికీ తెలిసినవే. ఏపీలో కూటమి బలంగా ఉండటంతో నేరుగా బీజేపీలో చేరడానికి సాంకేతిక, రాజకీయ ఇబ్బందులు ఉన్నాయి. ఈ క్రమంలో ప్రభుత్వ వ్యతిరేక ఓటు లేదా ఒక వర్గం అసంతృప్తి ఓట్లు వైఎస్సార్ సీపీకి మళ్లీ గంపగుత్తగా పడకుండా నిరోధించేందుకు ఒక ప్రత్యేక టూల్ గా ఈ కొత్త పార్టీని రంగంలోకి దించుతున్నారా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. తటస్థంగా ఉంటూనే, తెరవెనుక ఢిల్లీ పెద్దల ప్రయోజనాలకు అనుగుణంగా పావులు కదిపేందుకు ఈ వేదిక ఉపయోగపడుతుందని భావిస్తున్నారు.ఇక మూడో కోణం వైఎస్ జగన్మోహన్ రెడ్డితో మైండ్ గేమ్. వైఎస్సార్‌సీపీలో సజ్జల రామకృష్ణారెడ్డి ప్రాబల్యం పెరిగి తనను పక్కనపెట్టిన నాటి నుంచి రగిలిపోతున్న విజయసాయిరెడ్డి.. తాడేపల్లి ప్యాలెస్‌కు గట్టి చెక్ పెట్టాలని చూస్తున్నారు. వైఎస్ కుటుంబానికి చెందిన నమ్మకస్తుడైన ఆడిటర్‌గా పార్టీలోని ప్రతి నాయకుడి ఆర్థిక మూలాలు, అంతర్గత బలహీనతలు, క్షేత్రస్థాయి నెట్‌వర్క్ ఆయనకు కొట్టినపిండి. కొత్త పార్టీ వేదిక ద్వారా వైఎస్సార్‌సీపీలోని అసంతృప్త నేతలను, ద్వితీయ శ్రేణి కేడర్‌ను తనవైపు తిప్పుకుని జగన్ ఓటు బ్యాంకును చీల్చగలనని బ్లాక్‌మెయిల్ చేసే ఎత్తుగడ కూడా ఇందులో దాగి ఉండవచ్చని పార్టీ వర్గాలు గుసగుసలాడుతున్నాయి.ఒక ప్రాంతీయ పార్టీని స్థాపించి క్షేత్రస్థాయిలో నిలబెట్టడం అనేది సాధారణ వ్యవహారం కాదు. కేవలం మీడియా దృష్టిని ఆకర్షించడానికో లేక బేరసారాల కోసమో పెట్టిన పార్టీలు కాలగర్భంలో కలిసిపోయిన చరిత్ర ఏపీలో ఎన్నో ఉన్నాయి. విజయసా యిరెడ్డి వేస్తున్న ఈ పాచికల వెనుక ఉన్న అసలు లక్ష్యం ? కేసుల నుంచి ఆత్మరక్షణ కోసమా, బీజేపీ రాజకీయ ప్రయోగమా లేక జగన్‌పై ప్రతీకారమా అన్నది ఆయన పార్టీ అధికారిక ప్రకటన చేసి మొదటి అడుగు వేసిన తర్వాతే పూర్తి స్పష్టత రానుంది.

# ప్రకాశంలో ఫ్యాన్ రెక్కలు కకావికలం



**ఒంగోలు :** రాష్ట్రంలో టీడీపీ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడిచిపోయాయి. 2024 ఎన్నికల్లో ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని 8నియోజకవర్గాల్లో 6 స్థానల్లో టీడీపీ కూటమి విజయం సాధించింది. అప్పటివరకు అధికారంలో వున్న వైసీపీ కేవలం రెండు చోట్ల మాత్రమే అతి కష్టం మీద గెలిచింది. ఒంగోలు పార్లమెంట్ స్థానంలో కూడా టీడీపీ జెండా ఎగరేసింది. ఇది అందరికీ తెలిసిందే. ఈ రెండేళ్ల కాలంలో టీడీపీ బలం ఏమాత్రం తగ్గిన దాఖలాలు లేవు. వైసీపీ పుంజుకున్న ఆనవాళ్లు కూడా కనిపించడం లేదు. ఇంకా చెప్పాలంటే ఘోర ఓటమి నుంచి వైసీపీ ఇంకా కోలుకోలేదు. జిల్లాలోని అన్నీ నియోజకవర్గాల్లో ఆ పార్టీకి నాయకత్వం లేకుండా పోయిన పరిస్థితి కనిపిస్తుంది. ఒంగోలు పార్లమెంట్ కు కనీసం ఇంచార్జిని కూడా నియమించుకోలేని దీనస్థితిలో కొట్టు మిట్టాడుతోంది. గత ఎన్నికల్లో ఇక్కడ నుంచి పోటీ చేసిన చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి నాలుగు రోజులు హడావుడి చేసినప్పటికి ఇప్పుడు ఇటు వైపు తొంగిచూడటం లేదు. ఈసారి ఎన్నికల్లో కొత్తగా అభ్యర్థిని వెదుక్కోవాల్సిన దుస్థితి వుంది. ఇక ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గంలో మాజీ మంత్రి బాలినేని శ్రీనివాస రెడ్డి ఫ్యాన్ స్విచ్చాఫ్ చేసి వెళ్లిపోయాక కార్యకర్తలు ఉక్కపోతతో అల్లాడి పోతున్నారు. చుండూరి రవిబాబు ఇంచార్జిగా పనిచేస్తున్నప్పటికీ పార్టీ శ్రేణులకు నమ్మకం కలిగించలేక పోతున్నాడు. కొండపి నియోజకవర్గంలో మరో మాజీ మంత్రి ఆదిమూలపు సురేష్ ఇష్టం లేని కాపురం చేస్తున్నారు. మాటి మాటికీ పాత ఇంటి వైపు తొంగి చూస్తున్నారు. గిద్దలూరులో కుందూరు నాగార్జున రెడ్డి పరిస్థితి కూడా అంతే. ఆయనకు మార్కాపురం మీదనే మనసుంది.గిద్దలూరులో పోటీ చేస్తే గెలిచే అవకాశం ఉన్నప్పటికీ అన్నా రాంబాబు మార్కాపురం వదిలి పెట్టనని మంకు పట్టు పడుతున్నారు. ఎర్రగొండ పాలెంలో ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ కు ఆదిమూలపు సురేష్ తలనొప్పిగా తయారయ్యాడు. దర్శిలో వైసీపీ జిల్లా అధ్యక్షుడు బూచేపల్లి శివ ప్రసాద్ కు పార్టీలో సమస్య లేదు కానీ టీడీపీ ఇంచార్జి గొట్టిపాటి లక్ష్మి నుంచి గట్టి పోటీ ఎదురవుతోంది. కనిగిరిలో దద్దాల నారాయణను బలవంతంగా కొనసాగిస్తున్నారని పార్టీ శ్రేణులు చెప్పుకుంటున్నారు. ఇకపోతే అద్దంకి నియోజకవర్గం వైసీపీకీ మింగుడు పడటం లేదు. 2019లో కూడా అక్కడ గొట్టిపాటి రవికుమార్ టీడీపీ జెండా ఎగరేశారు. ఇప్పుడు మంత్రిగా మరింత పట్టు సాధించారు. ఇక్కడ వైసీపీకి సీజన్ కు ఒకరు చొప్పున ఇంచార్జిలు మారుతున్నారు. ప్రస్తుతం అశోక్ కుమార్ ఇంచార్జిగా వున్నారు. ఈయన కొనసాగుతారో, కొత్త ఇంచార్జి వస్తాడో కేడర్ కు తెలియదు. కొండపిలో కూడా వైసీపీకి ఒక ఇంచార్జి లేడు. పార్ట్ టైమ్ లీడర్ గా సురేష్ వ్యవహారిస్తున్నట్లు కార్యకర్తలు చెప్పుకుంటున్నారు. ఒంగోలు ఎంపీ సీటు ఖాళీగా వుంది. ఇలాంటి పరిస్థితిలో పార్టీ ఎప్పటికి కోలుకుంటుందో ఏమో అని వైసీపీ శ్రేణులు గొనుక్కుంటున్నారు.

## ఎంపీ అవినాష్‌రెడ్డి నివాసంలో ఈడీ సోదాలు

-మొదటిపేజీ తరువాయి

భారీగా నగదు అక్రమ మార్పిడి, మనీ లాండరింగ్ జరిగినట్లు స్పష్టమవడంతో ఈ సొమ్మును నిందితులకు ఎవరిచ్చారు? దీని వెనుక ఎవరున్నారు? ఇంత మొత్తం ఎక్కడినుంచి వచ్చింది? అనే కోణాల్లో హైదరాబాద్‌లోని జోనల్ ఈడీ అధికారులు దర్యాప్తు ప్రారంభించారు. 5 బృందాలుగా ఏర్పడి ఏకకాలంలో 7 చోట్ల సోదాలు చేశారు.

**దస్తగిరి ఇంట్లోనూ తనిఖీలు:**

ఎంపీ అవినాశ్‌రెడ్డికి చెందిన హైదరాబాద్ కోకాపేటలోని ఓపెన్ స్పైస్‌లోని నివాసంతో పాటు పులివెందులలోని ఆయన ఇంట్లోనూ అధికారులు సోదాలు చేశారు. పులివెందులలో ఇంటికి తాళం వేసి ఉండటంతో కొద్దిసేపు బయటే వేచి ఉన్నారు. కాసేపటికి అవినాశ్‌రెడ్డి చిన్నాన్న మనోహర్‌రెడ్డిని పిలిపించి తాళం తెరిపించారు. హత్య కేసులో కీలక నిందితులు సునీల్ యాదవ్, దేవిరెడ్డి శివశంకర్‌రెడ్డి నివాసాల్లోనూ సోదాలు చేశారు. తొండూరు మండలం టి. తుమ్మలపల్లిలో ఉంటున్న మరో నిందితుడు ఎర్ర గంగిరెడ్డి, అప్రూవర్‌గా మారిన దస్తగిరి ఇంట్లోనూ తనిఖీలు చేశారు.

శివశంకర్‌రెడ్డి కుమారుడు డాక్టర్ చైతన్య రెడ్డిని ఈడీ అధికారులు కడప నుంచి పిలిపించారు. శివశంకర్‌రెడ్డి నివాసంలో అతన్ని విచారించారు. 2023 నవంబర్‌లో వైద్య శిబిరం ఏర్పాటు పేరిట కడప జైలుకు వెళ్లిన చైతన్యరెడ్డి అక్కడ రిమాండ్ ఖైదీగా ఉన్న దస్తగిరిని బెదిరించినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో చైతన్యరెడ్డిని విచారించినట్లు తెలుస్తోంది. సోదాల్లో అవినాశ్ రెడ్డి నివాసం నుంచి లెక్కతేలని 24 లక్షల రూపాయల నగదు, 2 బ్యాంక్ లాకర్ల తాళాలు, కీలక డిజిటల్ పరికరాలను స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు ప్రకటించారు. హత్యకు సంబంధించిన 40 కోట్ల సుపారీపై దృష్టి సారించినట్లు వెల్లడించారు.

## ఈ నెల 29 నుంచి సీడ్ యాక్సెస్ రహదారి మూడో దశ పనులు

-మొదటిపేజీ తరువాయి

విజయవంతంగా జరిగిందని చెప్పారు. రాజధాని నిర్మాణంలో భాగంగా ప్రస్తుతం ఇన్నర్ రింగ్ రోడ్డు, రైల్వే లైన్ నిర్మాణంపై దృష్టి సారించామని.. ఆ తర్వాత విమానాశ్రయం నిర్మాణంపై నిర్ణయం తీసుకుంటామని మంత్రి చెప్పారు. ఇకపై ప్రతినెలా ఒక్కో టవర్ నిర్మాణం పూర్తి చేస్తామని వెల్లడించారు. రైతుల ప్లాట్ల అభివృద్ధి కోసం ఈనెల 27న టెండర్లు ఓపెన్ చేస్తున్నామని, ఆ తర్వాత వెంటనే పనులు ప్రారంభిస్తామన్నారు.

## ఏపీ మున్సిపాలిటీల సమూల ప్రక్షాళన

-మొదటిపేజీ తరువాయి

ఉత్తర్వులు జారీ చేసింది. మున్సిపాలిటీల్లో మౌలిక సదుపాయాల కల్పన కోసం ప్రభుత్వం పబ్లిక్-ప్రైవేట్ భాగస్వామ్య పద్ధతిలో ముందుకెళ్తోంది. మంజూరైన రూ.7,469.46 కోట్లలో రూ.5,500 కోట్లు మూలధన పనులకు, మిగతా రూ.1,969.46 కోట్లు పదేళ్ల వడ్డీ చెల్లింపుల కోసం కేటాయించారు. ఈ నిధులతో రాష్ట్రవ్యాప్తంగా 4,388 కి.మీ మేర రోడ్ల నిర్మాణం, 541 పార్కులు, 1,186 కి.మీ సెంట్రల్ మీడియన్లు, 20,340 వీధి దీపాలు ఏర్పాటు చేయనున్నారు. ప్రాజెక్టు వ్యయంలో 40 శాతం అంటే రూ.2,200 కోట్లు, ప్రభుత్వం ఎల్ఆర్ఎస్/బీపీఎస్ నిధుల ద్వారా ముందుగా చెల్లిస్తుంది.

**పదేళ్ల పాటు నిర్వహణ**

మిగతా 60 శాతం అంటే రూ.3,300 కోట్లు గుత్తేదారు సంస్థ భరిస్తుంది. పనులు పూర్తయిన తర్వాత పదేళ్ల పాటు నిర్వహణ బాధ్యత కూడా ఆ సంస్థదే. ఎస్క్రో ఖాతా ద్వారా 40 త్రైమాసిక వాయిదాల్లో ప్రభుత్వం వారికి నిధులు చెల్లిస్తుంది. రాష్ట్రవ్యాప్తంగా పట్టణాల్లో మౌలిక వసతుల లేమిపై ప్రభుత్వం శాస్త్రీయంగా గ్యాప్ అసెస్‌మెంట్ నిర్వహించింది. అమృత్ 2.0, ఏఐఐబీ, యూఐడీఎఫ్ పథకాల ద్వారా ఇప్పటికే రూ.15,274 కోట్ల పనులు జరుగుతున్నాయి. అభివృద్ధి పనులను విడివిడిగా కాకుండా రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు తదితర పనులన్నింటినీ ఒకేసారి సమగ్రంగా చేపట్టాలని పురపాలక శాఖ మంత్రి నారాయణ స్పష్టం చేశారు. జనాభా వృద్ధి, భవిష్యత్ అవసరాలకు ముందే మౌలిక వసతులు కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి సురేశ్? కుమార్ వెల్లడించారు.

**తొలిదశలో 1,153 ఎలక్ట్రిక్ ఆటోలు**

పట్టణాభివృద్ధితో పాటు పారిశుద్ధ్యం, రాజధాని నిర్మాణాలపైనా సర్కారు ప్రత్యేక దృష్టి సారించింది. చెత్త రహిత పట్టణాల కోసం 108 సమీకృత ఘన వ్యర్థాల నిర్వహణ కేంద్రాలకు ఇప్పటికే వర్క్ ఆర్డర్లు జారీ చేసింది. ఇంటింటి చెత్త సేకరణ కోసం తొలిదశలో 1,153 ఎలక్ట్రిక్ ఆటోలను స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఆధ్వర్యంలో రంగంలోకి దించుతోంది. రాజధాని అమరావతిలో మౌలిక వసతుల కోసం ఏకంగా రూ.66,802 కోట్ల పనులు మంజూరు కాగా, ఇప్పటికే రూ.43,422 కోట్ల పనులు మొదలయ్యాయి. పెండింగ్‌లో ఉన్న ఏపీ టిడ్కో ఇళ్ల నిర్మాణాలను 2026 డిసెంబర్ నాటికి పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించుకుంది.

## పాపం..వంశీమోహన్ కర్మ రిటర్న్స్

**విజయవాడ:** ఉమ్మడి కృష్ణా జిల్లా రాజకీయాల్లో ఒకప్పుడు తిరుగులేని నాయకుడిగా, గన్నవరం నియోజకవర్గంలో చక్రం తిప్పిన మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీమోహన్ పరిస్థితి ఇప్పుడు సొంత పార్టీలోనే అత్యంత దయనీయంగా మారిందనే చర్చ జోరందుకుంది. వైఎస్ఆర్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని కలిసేందుకు విమానాశ్రయానికి వెళ్లిన వంశీకి అక్కడ విచిత్రమైన, అవమానకరమైన పరిస్థితి ఎదురైంది. విఐపీ విభాగానికి లేదా ప్రత్యేక పరిధికి అనుమతి దక్కకపోవడంతో, ఆయన సాధారణ కార్యకర్తలు, అభిమానులతో పాటు బారికేడ్ల వెనుక నిలబడాల్సి వచ్చింది. జగన్ బయటకు వచ్చే క్రమంలో ఆయన దృష్టిలో పడేందుకు మిగతా వారితో పాటు తోసుకుంటూ వెళ్లి పలకరించడానికి ప్రయత్నించిన దృశ్యాలు ఇప్పుడు సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతున్నాయి.ఒకప్పుడు నియోజకవర్గంలో సొంత ముద్ర వేసుకుని, అసెంబ్లీలోనూ బలమైన నేతగా నిలిచిన వంశీలాంటి సీనియర్ నేత.. ఈ రకంగా పలకరింపు కోసం నిలబడటం రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశమైంది. ఈ వీడియోలు బయటకు రావడంతో సోషల్ మీడియా నెటిజన్ల నుంచి, ఆయన అభిమానుల నుంచి విభిన్న ప్రతిస్పందనలు వ్యక్తమవుతున్నాయి. గతంలో గన్నవరంలో ఒక వెలుగు వెలిగిన నాయకుడికి, ఈరోజు సొంత పార్టీ అధినేతను కనీసం గౌరవగా పలకరించే వెసులుబాటు కూడా లేకపోవడం ఏంటి అంటూ పలువురు సానుభూతి వ్యక్తం చేస్తున్నారు. మరికొందరు మాత్రం అధికారంలో ఉన్నప్పుడు చేసిన అతి రాజకీయాలే ఆయనను ఈ స్థితికి తెచ్చాయని విమర్శిస్తున్నారు.ఈ ఘటనతో వల్లభనేని వంశీ అనుచరులు, స్థానిక వైఎస్ఆర్‌సీపీ శ్రేణులు తీవ్ర అసంతృప్తితో గుసగుసలాడుతున్నారు. నియోజకవర్గ స్థాయిలో సుదీర్ఘకాలం కీలకంగా వ్యవహరించి, పార్టీ కోసం అనేక రకాల సవాళ్లను ఎదుర్కొన్న మాజీ ఎమ్మెల్యేలకు, సీనియర్ నాయకులకు కనీస ప్రాధాన్యత ఇవ్వకుండా ఈ రకంగా విమానాశ్రయం బయట రోడ్డుపై లేదా బారికేడ్ల వెనుక నిలబెట్టడం ఎంతమాత్రం సమర్థనీయం కాదని వారు అభిప్రాయపడుతున్నారు. పార్టీ నాయకత్వమే ప్రత్యేక శ్రద్ధ తీసుకుని, జగన్‌ను విడిగా కలిసే సమయాన్ని లేదా తగిన గౌరవాన్ని కల్పించి ఉండాల్సిందని స్థానిక నాయకత్వం బహిరంగంగానే పెదవి విరుస్తోంది. 2024 అసెంబ్లీ ఎన్నికల పరాజయం తర్వాత వైఎస్ఆర్‌సీపీలో లీడర్‌షిప్ మేనేజ్‌మెంట్ స్పష్టంగా కనిపిస్తోంది. అధికారంలో ఉన్నప్పుడు నడిచిన వ్యవస్థ వేరు, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు శ్రేణులను, సీనియర్ నేతలను గౌరవించుకునే విధానం వేరు. క్షేత్రస్థాయిలో పార్టీ కోసం నిలబడిన మాజీ ఎమ్మెల్యేలను ఇలా సాధారణ కేడర్ తరహాలో నెట్టివేస్తే, రాబోయే రోజుల్లో మిగతా నేతల్లో కూడా నిరాశ పెరిగి పార్టీకి తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదం ఉంది. వంశీకి జరిగిన ఈ వీధి పరాభవం ద్వితీయ శ్రేణి నాయకుల్లో మానసిక స్థైర్యాన్ని దెబ్బతీసే అంశంగా మారింది. గన్నవరం రాజకీయంలో ఎంతో ప్రాబల్యం ఉన్న వల్లభనేని వంశీకి ఎదురైన ఈ అనుభవం.. వైఎస్ఆర్‌సీపీలో నేతలకు దక్కుతున్న ప్రాధాన్యతపై అనుమానాలు రేకెత్తిస్తోంది. కేవలం ప్రచారానికి, కార్యకర్తలను సమీకరించడానికే సీనియర్లను వాడుకుని, అధినేతను కలిసే సమయంలో సాధారణ జనంలా నిలబెట్టే సంస్కృతి తగదని సొంత పార్టీ నేతలే భావిస్తున్నారు.

# జాతీయ నేత్రదాన పక్షోత్సవాలు విజయవంతం చేద్దాం

## - డాక్టర్ అగర్వాల్ నేత్రనిధి ప్రతినిధి పవన్ కుమార్,

పులివెందుల,కదిలించే వార్త ఆగస్టు 21: దేశ వ్యాప్తంగా ఈ నెల 25 వ తేదీ నుండి ప్రారంభం అవుతున్న జాతీయ నేత్రదాన పక్షోత్సవాల సందర్భంగా నేత్రదానంపై ప్రజల్లో మరింత అవగాహన కల్పించి, నేత్రదాన ఉద్యమాన్ని విజయవంతం చేయాలని డాక్టర్ అగర్వాల్ నేత్రనిధి ప్రతినిధి పవన్ కుమార్ మరియు స్నేహిత అమృత హస్తం సేవాసమితి నేత్ర సేకరణ కేంద్రం అధ్యక్షులు రాజు పిలుపునిచ్చారు. పులివెందుల నేత్ర సేకరణ కేంద్రం ను పరిశీలించిన పవన్ కుమార్ అధ్యక్షులు రాజు, టెక్నీషియన్ అరవింద్ లతో కలిసి నేత్రదానంపై అవగాహన కార్యక్రమాలతో నేత్రదానం పై ప్రజలను చైతన్య వంతులను చేసి అంధత్వ నివారణ కొరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మరణానంతరం దానం చేసే నేత్రాలు ఇద్దరు అంధులకు వెలుగును ప్రసాదిస్తాయని తెలిపారు. సమాజంలో ప్రతి ఒక్కరూ నేత్రదాన ప్రతిజ్ఞ చేసి తమ కుటుంబ సభ్యులకు కూడా ఈ విషయంపై అవగాహన కల్పించాలని కోరారు. నేత్రదానం ద్వారా అనేక మంది కార్నియా సమస్యలతో బాధపడుతున్న వారికి చూపు అందించవచ్చని, ఇది అత్యంత గొప్ప మానవతా సేవ అని పేర్కొన్నారు. స్నేహిత అమృత హస్తం సేవాసమితి ఆధ్వర్యంలో పులివెందులలో కొనసాగుతున్న నేత్ర సేకరణ కార్యక్రమాలకు ప్రజలు సహకరించాలని నేత్రదానం చేసేందుకు 9966509364 కి సమాచారం




ఇవ్వాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నేత్ర సేకరణ కేంద్రం టెక్నీషియన్ అరవింద్, సేవాసమితి ప్రతినిధులు పాల్గొన్నారు

# మానవతా సేవలను మరింత విస్తరిస్తాం

## -వేంపల్లె మానవతా సంస్థ సమావేశంలో భవిష్యత్ కార్యాచరణపై చర్చ

వేంపల్లె ఆగస్టు 21 (కదిలించే వార్త): ప్రజలకు మరింత విస్తృతంగా సేవలు అందించేందుకు మానవతా సంస్థ ఆధ్వర్యంలో చేపట్టాల్సిన భవిష్యత్ సేవా కార్యక్రమాలు, కార్యాచరణ ప్రణాళికలపై వేంపల్లెలో జరిగిన సమావేశంలో చర్చించారు.ఈ సందర్భంగా మానవతా సంస్థ వ్యవస్థాపకులు శ్రీ రామచంద్రరెడ్డి, సెంట్రల్ కమిటీ సభ్యులు శ్రీ సుబ్బారెడ్డి వేంపల్లెకు విచ్చేశారు. చైతన్య పాఠశాల ఆవరణంలో మానవతా సంస్థ వేంపల్లె చైర్మన్ శ్రీ చక్రపాణి ఆధ్వర్యంలో సంస్థ ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు.సమావేశంలో సంస్థ సేవా కార్యక్రమాలు, ఆశయాలు, భవిష్యత్ కార్యాచరణపై వ్యవస్థాపకులు రామచంద్రరెడ్డి సభ్యులకు విలువైన సూచనలు, సమాచారం అందించారు. ఇటీవల వేంపల్లెలో మానవతా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన శాంతి ర్యాలీని విజయవంతంగా నిర్వహించినందుకు వేంపల్లె మానవతా బృందాన్ని అభినందించారు.అలాగే ఈ ఏడాది సంస్థ సభ్యత్వాన్ని మరింత విస్తరించడం, ఎక్కువ మంది ప్రజలను సేవా కార్యక్రమాల్లో భాగస్వాములను చేయడం, సమాజానికి మరింత ఉపయోగకరమైన కార్యక్రమాలను చేపట్టడం వంటి అంశాలపై చర్చించారు.ప్రజలకు అవసరమైన సేవలను గుర్తించి, వాటిని మరింత విస్తృతంగా అందించేందుకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని సమావేశంలో నిర్ణయించారు. సేవా కార్యక్రమాల్లో ప్రతి సభ్యుడు చురుకుగా భాగస్వామి కావాలని సూచించారు.ఈ సమావేశం సభ్యుల్లో నూతన ఉత్సాహాన్ని నింపిందని,



భవిష్యత్‌లో మానవతా సేవలను మరింత విస్తరించేందుకు సమావేశం మార్గదర్శకంగా నిలిచిందని నిర్వాహకులు తెలిపారు.ఈ సమావేశంలో మానవతా సంస్థ జిల్లా సంయుక్త కార్యదర్శి యోగేశ్వ రబాబు, కార్యదర్శి శివమహేశ్వరరెడ్డి, ఉపాధ్యక్షుడు చైతన్యకుమార్, కోశాధికారి ధనుంజయ, బోర్డు సభ్యులు యస్థాన్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు."మానవతా సేవే మన ధ్యేయం.. సేవే మన బలం" అనే స్ఫూర్తితో సేవా కార్యక్రమాలను మరింత విస్తృతం చేయాలని సభ్యులు ప్రతిజ్ఞ చేశారు.

# నేడు,రేపు ప్రత్యేక ఓటర్ల నమోదు కార్యక్రమం

## -పోలింగ్ కేంద్రాల్లో అందుబాటులో ఉండనున్న బూత్ స్థాయి అధికారులు

## -కొత్త ఓటర్ల నమోదు, మార్పులు,చేర్పులకు సువర్ణావకాశం

పులివెందుల కదిలించే వార్త ఆగస్టు 21:

భారత ఎన్నికల కమిషన్, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పులివెందుల నియోజకవర్గంలో నేడు,23 (ఆదివారం) తేదీల్లో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఓటర్ల నమోదు అధికారి,ఆర్డిఓ జి.చిన్నయ్య,తహశీల్దార్ నజీర్ అహ్మద్,మున్సిపల్ కమిషనర్ శివ తనుజ తెలిపారు.?క్లెయిమ్స్ మరియు అభ్యంతరాల స్వీకరణలో భాగంగా ఈ రెండు రోజుల్లో ఉదయం 10:00 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు బూత్ స్థాయి అధికారులు తమ పరిధిలోని పోలింగ్ కేంద్రాలలో అందుబాటులో ఉంటారన్నారు.??ఫారం నెం.6 కొత్త ఓటరుగా నమోదు చేసుకోవడానికి,?ఫారం నెం.7 ఓటర్ల ముసాయిదా జాబితాపై అభ్యంతరాలు తెలపడానికి / పేర్ల తొలగింపునకు,?ఫారం నెం.8 ఓటర్ల జాబితాలో పేరు,తండ్రి/భర్త/తల్లి పేరు,చిరునామా తదితర వివరాల మార్పులు మరియు చేర్పుల కొరకు చేసుకోవాలని తెలిపారు.?ఈ ఫిజికల్ దరఖాస్తు ఫారాలను దీూాల వద్ద ఉచితంగా పొందవచ్చని,పూరించిన దరఖాస్తులను అక్కడే అధికారులకు అందజేయవచ్చని పేర్కొన్నారు.పులివెందుల నియోజకవర్గంలోని మొత్తం 309 పోలింగ్ కేంద్రాల్లో ఈ అవకాశం కల్పించబడింది.అర్హులైన పౌరులు,ఓటర్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పులివెందుల తహశీల్దార్,మున్సిపల్ కమిషనర్ మరియు ఓటర్ల నమోదు అధికారి ఈ ఆర్ ఓ విజ్ఞప్తి చేశారు.

# మాజీ మంత్రి పసుపులేటి బ్రహ్మయ్య 7వ వర్ధంతి సందర్భంగా దుప్పట్ల పంపిణీ

కడప ఆగస్టు 21 కదిలించే వార్త ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రివర్యులు, రాజంపేట మాజీ శాసనసభ్యులు కీ.శే. పసుపులేటి బ్రహ్మయ్య 7వ వర్ధంతి సందర్భంగా తెలుగుదేశం పార్టీ కోశాధికారి మలిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం కడప నగరంలోని పలు ప్రాంతాల్లో ఆధారంలేని నిరాశ్రయులు, అభాగ్య వృద్ధులకు దుప్పట్లు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. పసుపులేటి బ్రహ్మయ్య స్మారకార్థం చేపట్టిన ఈ సేవా కార్యక్రమానికి ఆయన కుమారులు, రాజంపేట టీడీపీ యువ నాయకులు పసుపులేటి వీర పవన్ కుమార్ సహకారం అందించారు.ఈ సందర్భంగా మలిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ పసుపులేటి బ్రహ్మయ్య సేవలను స్మరించుకుంటూ ప్రతి సంవత్సరం పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నిరాశ్రయులు, వృద్ధులకు అండగా నిలవడం సామాజిక బాధ్యతగా భావిస్తున్నామని పేర్కొన్నారు.కార్యక్రమంలో సుబ్బరాయుడు, వెంకటాద్రి, భాష తదితరులు పాల్గొన్నారు.



# స్థానిక సంస్థల ఎన్నికలు వెంటనే నిర్వహించాలి

## -రాష్ట్ర అధ్యక్షులు ఎస్ చంద్రశేఖర్

కడప ఆగస్టు 21 కదిలించే వార్త

రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకుండా ఎన్నికల ప్రక్రియను జాప్యం చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని లోకసత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఎస్. చంద్రశేఖర్ అన్నారు. శుక్రవారం కడప నగరం వైయస్సార్ ప్రెస్ క్లబ్ లో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజాస్వామ్యబద్ధంగా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు.జడ్పీటీసీ, ఎంపీటీసీ, మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికలను వెంటనే నిర్వహించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో స్థానిక సంస్థల పదవీకాలం పూర్తవుతున్న నేపథ్యంలో ఎన్నికల నిర్వహణపై ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.గత వైసీపీ ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించకుండా కాలయాపన చేసిందని, దాని వల్ల ప్రజలకు ఇబ్బందులు ఎదురయ్యాయని విమర్శించారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం గత పరిస్థితులను పునరావృతం చేయకుండా ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు నిర్వహించాలని కోరారు. స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి రిజర్వేషన్లను కూడా వెంటనే ప్రకటించి, ఎన్నికల ప్రక్రియను ప్రారంభించాలని అయన డిమాండ్ చేశారు. ప్రజలకు తమ



ప్రజాస్వామ్య హక్కును వినియోగించుకునే అవకాశం కల్పించేందుకు ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షులు పయ్యావుల వేణుగోపాల్, జిల్లా అధ్యక్షులు దేవర శ్రీకృష్ణ, లోకసత్తా నాయకులు రెడ్డయ్య, జోహార్ వలి సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎస్.ఐ జగదీశ్వర రెడ్డి, ప్రశంశ పత్రం

లింగాల కదిలించే వార్త ఆగస్టు 21జిల్లా ఎస్పీ చేతుల మీదుగా లింగాల ఎస్.ఐ జగదీశ్వర రెడ్డి, ప్రశంశ, ప్రశంసా పత్రాన్ని అందుకోవడం జరిగింది.ఇటీవలి కాలంలో కేసులను ఛేదించి అత్యుత్తమ పనితీరు కనబరచిన పోలీస్ అధికారుల కు, సిబ్బందికి నగదు రివార్డులు, ప్రశంసా పత్రాలు అందచేసిన జిల్లా ఎస్.పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పీ.ఎస్ ప్రశంసా పత్రాలు అందజేశారు..ఈకార్యక్రమంలోపులివెందుల డి.ఎస్.పి బి.మురళి నాయక్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..



# వాస్తవాలు చెప్పిన సీఎం చంద్రబాబుకు అభినందనలు

## -విభజన సమస్యల పరిష్కారానికి కేంద్రంపై ఒత్తిడి తేవాలి

## -డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి



వేంపల్లె ఆగస్టు 21 (కదిలించే వార్త):

రాష్ట్ర విభజన జరిగి 12 సంవత్సరాలు గడిచినా ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించిన విభజన సమస్యలు ఇంకా పూర్తిస్థాయిలో పరిష్కారం కాలేదన్న వాస్తవాలను దక్షిణాది రాష్ట్రాల ప్రాంతీయ మండలి సమావేశంలో ప్రస్తావించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి అభినందించారు. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా అధ్యక్షతన గురువారం తమిళనాడులోని మహాబలిపురంలో జరిగిన దక్షిణాది రాష్ట్రాల ప్రాంతీయ మండలి సమావేశంలో ముఖ్యమంత్రి రాష్ట్ర విభజన సమస్యలను ప్రస్తావించడం హర్షణీయమని తులసిరెడ్డి పేర్కొన్నారు.రాష్ట్ర విభజన సమయంలో అప్పటి కేంద్రంలోని యూపీఏ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌కు పలు హామీలు ఇచ్చిందని ఆయన తెలిపారు. వాటిలో ప్రత్యేక హోదా, రాయలసీమ--ఉత్తరాంధ్రకు బుందేల్‌ఖండ్ తరహా ప్రత్యేక అభివృద్ధి ప్యాకేజీ, కడపలో సమీకృత ఉక్కు కర్మాగారం, దుగ్గరాజపట్నం వద్ద మేజర్ పోర్టు, విశాఖ--విజయవాడ మెట్రో రైలు ప్రాజెక్టులు, విజయవాడ--తిరుపతి విమానాశ్రయాల అభివృద్ధి, విశాఖ--చెన్నై పారిశ్రామిక కారిడార్ వంటి అంశాలు ఉన్నాయని వివరించారు.అలాగే కృష్ణా నది యాజమాన్య బోర్డు కార్యాలయాన్ని ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటు చేయడం, విభజన చట్టంలోని 9, 10 షెడ్యూళ్లలోని సంస్థల ఆస్తులు, అప్పులను రెండు రాష్ట్రాల మధ్య విభజించడం వంటి అంశాలు కూడా పరిష్కారం కావాల్సి ఉందన్నారు.ఈ సమస్యలు సకాలంలో పరిష్కారమై ఉంటే సీమాంధ్ర ప్రాంతం మరింత అభివృద్ధి చెంది ఉండేదని తులసిరెడ్డి అన్నారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం, రాష్ట్రంలో ప్రాంతీయ పార్టీలు అధికారంలో ఉన్నప్పటికీ విభజన సమస్యలు 12 ఏళ్లుగా పెండింగ్‌లో ఉండటం విచారకరమని విమర్శించారు.ఇప్పటికైనా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ధైర్యంగా కేంద్రం దృష్టికి రాష్ట్ర సమస్యలను తీసుకెళ్లడం అభినందనీయమని పేర్కొన్నారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించిన పెండింగ్ సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించాలని తులసిరెడ్డి డిమాండ్ చేశారు.

# వెంకటేశ్వర స్వామివారికి వెండి పాదాల కానుక

## -రూ.1.50 లక్షల విలువైన వెండి పాదాలను సమర్పించిన భక్త దంపతులు



వేంపల్లె ఆగస్టు 21 (కదిలించే వార్త): వేంపల్లె పట్టణంలోని కడప--పులివెందుల ప్రధాన రహదారి పక్కన ఉన్న శ్రీ వృషభ చలేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ వెంకటేశ్వర స్వామివారి ఆలయానికి భక్తులు విలువైన కానుకను సమర్పించారు.వేంపల్లి పట్టణానికి చెందిన వల్లూరు వెంకటసుబ్బారెడ్డి, ఆయన ధర్మపత్ని పూర్ణమ్మ దంపతులు సుమారు రూ.1.50 లక్షల విలువైన వెండి పాదాలను స్వామివారికి భక్తిశ్రద్ధలతో కానుకగా సమర్పించారు.ఈ సందర్భంగా ఆలయ సంప్రదాయం ప్రకారం అర్చకులు తిరుమల వేణు ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దాత దంపతులను ఆలయ మర్యాదలతో సత్కరించి, స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ పి.వి. రమణ పాల్గొని దాత దంపతులను అభినందించారు. స్వామివారి సేవలో కే. సుభాష్, కార్యనిర్వహణ అధికారి పాల్గొన్నారు.భక్తి, దైవ సేవాభావంతో స్వామివారికి వెండి పాదాలను సమర్పించిన దాత దంపతులను ఆలయ నిర్వాహకులు అభినందించారు.

# హోమియోపతి వైద్యులుగా డా.శివజ్యోతి బాధ్యతలు



కమలాపురం కదిలించే వార్త ఆగస్టు 21

కమలాపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో హోమియోపతి వైద్యులుగా డా.శివ జ్యోతిబాధ్యతలు చేపట్టారు. హోమియోపతి డాక్టర్ గాతిరుపతిలో రెగ్యులర్ వైద్యురాలిగా విధులు నిర్వహిస్తున్నారు. డిప్యుటేషన్‌పై కమలాపురం ప్రభుత్వ ఆసుపత్రి కి వచ్చారు. ఈ హోమియోపతి డాక్టర్వారంలో రెండు రోజులు పాటు మాత్రమే అందుబాటులో ఉంటారు.ప్రతి శుక్రవారం, శనివారం మాత్రమే కమలాపురంలో అందుబాటులో ఉండి ప్రజలకు హోమియోపతి వైద్య సేవలు అందించనున్నారు. చికిత్స అవసరమైన వారు ఈ రెండు రోజుల్లో ఆసుపత్రికి వచ్చి సేవలను సద్వినియోగం చేసుకోవాలని హోమియోపతి డాక్టర్ తెలిపారు.

# పౌర హక్కుల సంఘాల సదస్సును జయప్రదం చేయండి

కడప ఆగస్టు 21 కదిలించే వార్త ఈనెల 23వ తేదీన ఆదివారం జరిగే పౌర హక్కుల సంఘాల సదస్సును జయప్రదం చేయాలని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సి.వెంకటేశ్వర్లు తెలిపారు. శుక్రవారం ఈ సందర్భంగా కడప నగరంలోని వైయస్సార్ ప్రెస్ క్లబ్ లో మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ దేశంలో జరుగుతున్న విద్వేషపూరితమైన పరిస్థితులైన మతం కులం రాజకీయంగా జరుగుతున్న అన్యాయాలపై సదస్సు నిర్వహిస్తున్నామని తెలిపారు. దేశంలో జరుగుతున్న జంజి ఉద్యమాలు వాటి పరిశీలనపై అవగాహన సదస్సును నిర్వహిస్తున్నామని తెలిపారు. రైతులు కార్మికులు నిరుద్యోగులు ప్రశ్నిస్తే అర్బన్ నక్సలైట్లు అంటారు కొద్ది రోజులు ముందు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మేధావులు దిమాక్ నక్సలైట్లు అంటారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి యువతను దేశాన్ని నాశనం చేసే బొద్దింకలతో పోల్చారు. ఢిల్లీలో ధర్నా నిర్వహించిన నీటి విద్యార్థులను బంగ్లాదేశ్ చైనా పాకిస్తాన్ నుంచి వచ్చిన దేశద్రోహులని పోల్చారు. వీటన్నిటిపై పెద్ద ఎత్తున వ్యతిరేకత రావడంతో ప్రధానమంత్రి సెల్ఫీ వీడియోతో ప్రజలకు సమాధానం చెప్పారు. ఇలా ఎంతవరకు ప్రజలను మభ్యపెడతారన్నారు. వీటన్నిటిపై పౌర హక్కుల సంఘం ఆధ్వర్యంలో సదస్సు నిర్వహిస్తున్నామని ప్రజలందరూ పాల్గొనాలని వారి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గుర్రప్ప రిటైర్డ్ ఇంజనీర్ మల్లెల భాస్కర్ ప్రజా సంఘాల నాయకులు లెనిన్ ప్రసాద్ బుద్ధిష్ట్ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.



# బీసీల రిజర్వేషన్ల పెంపుపై సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు

## -రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ చిట్టిబోయిన సుబ్బరాయుడు యాదవ్



కడప, ఆగస్టు 21: కదిలించే వార్త

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు రిజర్వేషన్లు పెంచుతూ నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు బీసీ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. శుక్రవారం కడప నగరంలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సివిల్ సప్లైస్ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ చిట్టిపోయిన సుబ్బరాయుడు యాదవ్ కార్యాలయంలో బీసీ కుల సంఘాల నాయకులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బీసీలకు స్థానిక సంస్థలు, మున్సిపాలిటీ ఎన్నికల్లో 33.33 శాతం, గ్రామ పంచాయతీ ఎన్నికల్లో 34 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు అసెంబ్లీలో తీర్మానం చేసి, తదుపరి జీవో విడుదల చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. అనంతరం ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలంతా ఐక్యంగా పనిచేసి టీడీపీ విజయానికి కృషి చేస్తామని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం అధ్యక్షుడు చేల్లో రవి, బెస్త సంఘం అధ్యక్షుడు సుబ్బరాయుడు, హరికృష్ణ, ముదిరాజు సంఘం అధ్యక్షుడు ఓబయ్యతో పాటు పలువురు బీసీ కుల సంఘాల నాయకులు, పెద్దలు పాల్గొన్నారు.

# వివేకా హత్య కేసును రాజకీయంగా తెరపైకి తేవడం డైవర్షన్ రాజకీయాల్లో భాగమే

## -మాజీ మేయర్ పాక సురేష్




కడప ఆగస్టు 21 కదిలించే వార్త స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో రాజకీయ లబ్ధి కోసమే వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసును మరోసారి తెరపైకి తీసుకొస్తున్నారని కడప మాజీ మేయర్ పాక సురేష్ విమర్శించారు. కడప నగరం జిల్లా వైయస్సార్ పార్టీ కార్యాలయంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూవైఎస్సార్‌సీపీ ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి నివాసంలో జరిగిన ఈడీ సోదాలకు అత్యధిక ప్రచారం కల్పించడం వెనుక రాజకీయ ఉద్దేశాలు ఉన్నాయని ఆరోపించారు. రాష్ట్రంలో డీఎస్సీ నియామకాలు, స్పోర్ట్స్ కోటా అవకతవకలు, గంజాయి ఘటనలు, సుగాలి ప్రీతి కుటుంబం న్యాయం కోసం చేస్తున్న పోరాటం వంటి పలు అంశాలపై ప్రజల్లో చర్చ జరుగుతోందని, వాటి నుంచి దృష్టి మళ్లించేందుకే వివేకా హత్య కేసును తెరపైకి తెస్తున్నారని అన్నారు.వివేకానందరెడ్డి హత్య కేసులో అసలు వాస్తవాలు, బాధ్యులు, కుట్ర వెనుక ఉన్న అంశాలు న్యాయపరమైన విచారణ ద్వారా వెలుగులోకి రావాలని పాక సురేష్ అన్నారు. రాజకీయ ఆరోపణలు, మీడియా ప్రచారాల కంటే కోర్టు విచారణ ద్వారా నిజాలు ప్రజలకు తెలియడం ముఖ్యమని పేర్కొన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల ముందు రాజకీయ డ్రామాలకు తెరదించి, కడప నగరంతో పాటు రాష్ట్రంలోని తాగునీరు, రోడ్లు, పారిశుద్ధ్యం, మౌలిక వసతులు వంటి ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం దృష్టి పెట్టాలని ఆయన కోరారు. ప్రజల దృష్టిని మళ్లించే రాజకీయాలు కాకుండా పారదర్శక పాలన అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని పాక సురేష్ స్పష్టం చేశారు.

# కందిమల్లయపల్లె బ్రహ్మంగారి మఠంలో అంగరంగ వైభవంగా శ్రీ వరలక్ష్మీ వ్రత పూజలు





బ్రహ్మంగారిమఠం కదిలించే వార్త ఆగస్టు 21

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరు వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి మఠంలో శ్రీ వరలక్ష్మీ వ్రతం సందర్భంగా పూజా కార్యక్రమాలు అంగరంగ వైభవంగా జరిగాయి. మఠాధిపతులు శ్రీశ్రీశ్రీ వీరధర్మజ వేంకటాద్రి స్వాముల వారి ఆధ్వర్యంలో మఠం చరిత్రలోనే మొట్టమొదటిసారిగా ఈ వేడుకలను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ఈ ప్రత్యేక పూజా కార్యక్రమంలో మఠాధిపతి శ్రీశ్రీశ్రీ వీరధర్మజ వేంకటాద్రి స్వామి వారి ధర్మపత్ని ఉమాదేవి, ఆయన సోదరులైన దత్తాత్రేయ స్వామి వారి ధర్మపత్ని రాధా గారలు తమ సతీసమేతంగా పాల్గొని వ్రతాన్ని శాస్త్రోక్తంగా పూర్తి చేశారు.ఈ సందర్భంగా స్థానిక మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై సామూహిక కుంకుమార్చనలు, ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి, స్వామి అమ్మవార్ల తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం కార్యక్రమానికి విచ్చేసిన స్థానిక పెద్దలను, విలేఖరులను మఠాధిపతులు శ్రీశ్రీశ్రీ వీరధర్మజ వేంకటాద్రి స్వాముల వారు దుశ్శాలువాలతో ఘనంగా సన్మానించి ఆశీర్వచనాలతో పాటు ప్రసాదాలను అందజేశారు.పూజా కార్యక్రమాల అనంతరం భక్తులందరికీ భారీ స్థాయిలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఇప్పటివరకు ఎన్నడూ లేని విధంగా ఈ సంవత్సరం శ్రీ వరలక్ష్మీ వ్రత పూజలను మఠంలో ఇంత వైభవంగా నిర్వహించడం పట్ల స్థానిక భక్తులు, మహిళలు తీవ్ర హర్షం వ్యక్తం చేశారు.

# గోశాల నిర్వహణకు అరబిందో ఫార్మా ఆర్థిక సహాయం







కదిలించే వార్త:- రణస్థలం

ఆగస్టు - 21, కోస్టా గ్రామం, రణస్థలం మండలం, లో గల గోశాల నిర్వహణకు అరోబిందో ఫార్మా ఫౌండేషన్ ఆర్థిక సహాయంగా 3 లక్షల రూపాయలు చెక్కు రూపంలో అందజేసారు. అరోబిందో ఫార్మా ఫౌండేషన్ కు సమాజం పట్ల తమకున్న బాధ్యతను మరోసారి చాటుకున్నాయి. గోసంరక్షణకు మద్దతుగా నిలుస్తూ, స్థానిక కోస్తా గ్రామంలో ఉన్న గోశాలలోని గోవుల దాణా మరియు నిర్వహణకు ఆర్థిక సహాయ అందించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మూడు లక్షల రూపాయల చెక్కును అరోబిందో ఫార్మా ఫౌండేషన్ ప్రతినిధులు శ్రీ రాజారెడ్డి గారు శుక్రవారం గోశాల సిబ్బందికి అందజేశారు.అరబిందో ఫార్మా యాజమాన్యానికి పరిశ్రమ ప్రతిందులకు గోశాల సిబ్బంది ప్రత్యేక కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలియజేశారు.

# నియోజక వర్గంలో అందరూ ఆనందంగా జీవించాలి

## -విజయవాడ దుర్గమ్మ సన్నిధిలో పూజలు చేసిన ఎచ్చర్ల శాసన సభ్యులు ఎన్ ఈ ఆర్





కదిలించే వార్త:- రణస్థలం ఆగస్టు - 21,

విజయవాడ ఇంద్రకీలాద్రిపై వెలసి ఉన్న శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారిని శ్రావణమాసం రెండవ శుక్రవారం పురస్కరించు కొని ఎచ్చర్ల శాసన సభ్యులు గౌరవ శ్రీ నడుకుదిటి ఈశ్వరరావు ఎన్ ఈ ఆర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితుల ఆశీర్వచనం తీసుకొని ప్రసాదం స్వీకరించారు.ఈ సందర్భంగా ఎన్ ఈ ఆర్ మాట్లాడుతూ పవిత్రమైన ఈ శ్రావణ మాసం నాడు వరములిచ్చే ఆ చల్లని తల్లిని దర్శించుకుని ఆశీస్సులు పొందడం ఆనందం గా ఉందన్నారు.నా ఎచ్చెర్ల నియోజకవర్గం లో ఆడపడుచుల కుటుంబాలలో సిరిసంపదలు, అష్ట ఐశ్వ ర్యాలు మరియు సకల సౌభాగ్యాలు కలగాలని ఒక అన్నగా ఆ అమ్మవారిని వేడుకున్నట్లు పేర్కొన్నారు.

# ప్రత్యేక ప్రచార దినాల్లో ఓటరు జాబితాపై అప్రమత్తంగా ఉండాలి

## -డిసిసి అధ్యక్షురాలు ఎన్ డి విజయ జ్యోతి



కడప, ఆగస్టు 21: కదిలించే వార్త

ప్రత్యేక సవరణ ప్రక్రియలో భాగంగా నిర్వహిస్తున్న ఓటరు జాబితా పరిశీలనపై కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పూర్తి స్థాయిలో అప్రమత్తంగా ఉండాలని వైఎస్సార్ కడప జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు ఎన్.డి. విజయ జ్యోతి సూచించారు.జిల్లాలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్తలు, నాయకులు, బూత్ స్థాయి కార్యకర్తలు ఓటరు జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియలో చురుగ్గా పాల్గొనాలని ఆమె పిలుపునిచ్చారు. దావాలు, అభ్యంతరాలు స్వీకరించే ప్రక్రియ జూలై 31 నుంచి ఆగస్టు 30 వరకు కొనసాగుతుందని తెలిపారు.ప్రత్యేక ప్రచార దినాల్లో ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద సంబంధిత బూత్ స్థాయి అధికారి (బిఎల్ఓ)తో పాటు కాంగ్రెస్ పార్టీ నియమించిన బూత్ స్థాయి ఏజెంట్ తప్పనిసరిగా అందుబాటులో ఉండేలా అసెంబ్లీ నియోజకవర్గాల సమన్వయకర్తలు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ముఖ్యంగా 18--19 సంవత్సరాల వయస్సు గల యువతను పెద్ద సంఖ్యలో కొత్త ఓటర్లుగా నమోదు చేయడానికి ఈ ప్రత్యేక ప్రచార దినాలను సద్వినియోగం చేసుకోవాలని విజయ జ్యోతి సూచించారు. అర్హత ఉన్నప్పటికీ ముసాయిదా జాబితాలో పేర్లు లేని ప్రతి ఒక్కరినీ గుర్తించి, వారి పేర్లు ఓటరు జాబితాలో చేరేలా అవసరమైన సహకారం అందించాలని తెలిపారు.అర్హులైన ప్రతి పౌరుడి పేరు ఓటరు జాబితాలో ఉండేలా, ఒక్క అర్హుడి పేరు కూడా నమోదు కాకుండా మిగిలిపోకుండా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు బాధ్యతతో పనిచేయాలని కోరారు.

# శ్రీ వరలక్ష్మీ వ్రతం వేడుకలు అంగరంగ వైభవంగా బీసీ రాష్ట్రం అధ్యక్షుడు జగన్నాథం



తిరుపతి రూరల్ కదిలించే వార్త 21 ఆగస్టు

తిరుపతిలో ఖాదీ కాలనీమహాలక్ష్మి స్వరూపిణి, సకల శుభాలను ప్రసాదించే తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి అనుగ్రహంతో శ్రీ వరలక్ష్మీ వ్రత పూజా కార్యక్రమాన్ని బీసీ సాధికార కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు జగన్నాథం నివాసంలో నేడు అత్యంత భక్తిశ్రద్ధలతో, అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అమ్మవారిని విశేషంగా అలంకరించి, ప్రత్యేక పూజలు, అర్చనలు, నైవేద్యాలు సమర్పించి భక్తిపూర్వకంగా పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రీ వరలక్ష్మీ వ్రతం అమ్మవారు కరుణామయి, భక్తుల కోరికలను తీర్చే తల్లిగా, సకల ఐశ్వర్యాలను ప్రసాదించే మహాలక్ష్మి స్వరూపంగా భక్తులచే కొలువబడుతున్నారని జగన్నాథం పేర్కొన్నారు.అమ్మవారి కృపాకటాక్షాలు ప్రతి కుటుంబంపై ఎల్లప్పుడూ ఉండాలని, ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, శాంతి, సిరిసంపదలు కలగాలని ఆకాంక్షించారు. అమ్మవారి దివ్య ఆశీస్సులతో సమాజంలో ప్రతి ఒక్కరూ అభివృద్ధి చెందుతూ, కుటుంబాలు సుఖశాంతులతో వర్ధిల్లాలని కోరుకున్నట్లు జగన్నాథం ఒక ప్రకటనలో తెలిపారు.శ్రీ పద్మావతి అమ్మవారి ఆశీస్సులతో ప్రతి ఇంటా సిరిసంపదలు, సుఖసంతోషాలు వెల్లివిరియాలని ప్రజలందరి జీవితాల్లో ఆనందం, శాంతి, శ్రేయస్సు నిండాలని కోరుకుంటున్నాను అని జగన్నాథం తెలిపారు.

## వీరి అకౌంట్లను క్లోజ్ చేసేస్తాం.. పీఐబీ ఖాతాదారులకు హెచ్చరిక..!

పీఎన్‌బీ బ్యాంక్ తన ఖాతాదారులకు బ్యాంకు ఖాతాల మూసివేతకు సంబంధించి ఒక హెచ్చరిక జారీ చేసింది. గత మూడేళ్లుగా ఎలాంటి లావాదేవీలు జరగని, బ్యాలెన్స్ సున్నాగా ఉన్న ఖాతాలను మూసివేయవచ్చని బ్యాంక్ పేర్కొంది. ఈ సమాచారాన్ని బ్యాంక్ తన అధికారిక ఎక్స్.మీకు కూడా పంజాబ్ నేషనల్ బ్యాంక్ (గ్రచీదీ)లో ఖాతా ఉందా? అయితే, ఈ వార్త మీకు చాలా ముఖ్యమైనది. ఆ బ్యాంక్ తన వినియోగదారులకు ఒక హెచ్చరిక జారీ చేసింది. మీరు సెప్టెంబర్ లోగా ఈ పనిని పూర్తి చేయకపోతే మీ ఖాతా నిలిచిపోవచ్చు. అసలు విషయం ఏమిటో తెలుసుకుందాం.

అసలు విషయం ఏమిటి?

పీఎన్‌బీ బ్యాంక్ తన ఖాతాదారులకు బ్యాంకు ఖాతాల మూసివేతకు సంబంధించి ఒక హెచ్చరిక జారీ చేసింది. గత మూడేళ్లుగా ఎలాంటి లావాదేవీలు జరగని, బ్యాలెన్స్ సున్నాగా ఉన్న ఖాతాలను మూసివేయవచ్చని బ్యాంక్ పేర్కొంది. ఈ సమాచారాన్ని బ్యాంక్ తన అధికారిక ఎక్స్ (గతంలో ట్విట్టర్) ఖాతాలో ఒక పోస్ట్ ద్వారా పంచుకుంది.

పోస్టులో ఏముంది?

బ్యాంకు ఈ పోస్ట్‌కు నిష్క్రియ ఖాతాలకు సంబంధించిన ముఖ్యమైన సమాచారం -- దయచేసి గమనించండి" అని శీర్షిక పెట్టింది. దాని తర్వాతి పోస్ట్‌లో ఇలా ఉంది. "గత మూడు సంవత్సరాలుగా కొన్ని ఖాతాలలో వినియోగదారులు లావాదేవీలు జరపలేదని, వాటిలో ఎలాంటి నిల్వ లేదని మా దృష్టికి వచ్చింది. దుర్వినియోగం, దానితో ముడిపడి ఉన్న నష్టాలను నివారించడానికి బ్యాంకు ఈ ఖాతాలను మూసివేయాలని నిర్ణయించింది." అందువల్ల, జూన్ 30, 2026 నాటికి మూడు సంవత్సరాలకు పైగా ఎటువంటి లావాదేవీలు లేదా కార్యకలాపాలు జరపని, జీరో లేదా నిల్వ లేని ఖాతాదారులకు ఈ నోటీసు జారీ చేయబడింది. అటువంటి ఖాతాదారులందరూ బ్యాంకుతో నిరంతరాయ బ్యాంకింగ్ సేవలను పొందడం కొనసాగించడానికి, సెప్టెంబర్ 13, 2026 లోపు తమ ఖ్జ పత్రాలను తమ సంబంధిత బ్యాంకు శాఖకు సమర్పించి, తమ ఖాతాలను పునరుద్ధరించుకోవాలని అభ్యర్థించడమైనది." అని బ్యాంకు తన పోస్ట్‌లో పేర్కొంది.

మీ ఖాతాను మూసివేయాలనుకుంటున్నారా?

ఇది మాత్రమే కాకుండా తమ ఖాతాను మూసివేయాలనుకుంటే తమ ఖాతా పెన్షన్, సబ్సిడీ, రుణం, బీమా లేదా మరే ఇతర చెల్లింపుతోనూ ముడిపడి లేదని ముందుగా ధృవీకరించుకోవాలని బ్యాంకు వినియోగదారులకు సూచించింది. ఏ విధమైన సమాచారం లేదా సహాయం కోసమైనా పీఎన్‌బీ టోల్-ఫ్రీ నంబర్లను కూడా జారీ చేసింది. భవిష్యత్తులో ఇటువంటి సమస్యలను నివారించడానికి, వినియోగదారులు తమ బ్యాంకు ఖాతాలలో ఎప్పటికప్పుడు లావాదేవీలు జరపాలని, తమ కేవైసీ వివరాలను అప్‌డేట్‌గా ఉంచుకోవాలని సూచించారు.



# కమల్ అమృత్ వాణి-234



ధైర్యేణ సాధ్యతే కార్యం న శీఘ్రతా ఫలప్రదా ।
విఘ్నేష్వపి న ముహ్యేత్ ధైర్యవాన్ సఫలో భవేత్॥

తాత్పర్యం.

ధైర్యంతో చేపట్టిన కార్యమే విజయాన్ని సాధిస్తుంది.

తొందరపాటు నిర్ణయాలు ఎల్లప్పుడూ ఫలప్రదంగా ఉండవు.కష్టాలు ఎదురైనప్పుడు ధైర్యాన్ని కోల్పోకూడదు.

వైఫల్యాలను చూసి ప్రయత్నాన్ని ఆపకూడదు.అడ్డంకులు మన సామర్థ్యాన్ని పరీక్షించే అవకాశాలు.స్థిరమైన ధైర్యం మనలోని భయాన్ని తొలగిస్తుంది.పట్టుదలతో ముందుకు సాగితే అసాధ్యమని అనుకున్న పనులు కూడా సాధ్యమవుతాయి.ధైర్యం, సహనం, నిరంతర ప్రయత్నం విజయానికి బలమైన మెట్లు.

-- కమలేకర్ నాగేశ్వర్ రావు 'కమల్'

## బండ్ల గణేష్ నివాసానికి ఎమ్మెల్యే పరిటాల సునీత

### కుమార్తె, అల్లుడికి ధర్మవరం పట్టు వస్త్రాలు ఇచ్చి శుభాకాంక్షలు

### పరిటాల రవితో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్న బండ్ల గణేష్



రాప్తాడు నియోజకవర్గం, కదిలించే వార్త, ఆగస్టు 21 :సినీనటుడు, నిర్మాత బండ్ల గణేష్ నివాసానికి రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత వెళ్లారు. గత ఆదివారం బండ్ల గణేష్ కుమార్తె జనని, అల్లుడు సూర్య తేజ వివాహం ఘనంగా జరిగింది. వివాహానికి పరిటాల శ్రీరామ్, పరిటాల సిద్ధార్థ హాజరయ్యారు. ఆరోజు హాజరు కాలేకపోయిన ఎమ్మెల్యే సునీత శుక్రవారం ఫిల్మ్ నగర్ లోని బండ్ల గణేష్ నివాసానికి వెళ్లారు. గణేష్ దంపతులు ఎమ్మెల్యే సునీతకు ఘన స్వాగతం పలికారు. నూతన వధూవరులకు ఆమె ధర్మవరం పట్టువస్త్రాలు ఇచ్చి ఆశీర్వదించారు. అనంతరం కుటుంబసభ్యులతో ఆత్మీయంగా గడిపారు. శ్రీరాములయ్య సినిమా సమయం నుంచి బండ్లగణేష్ కు పరిటాల కుటుంబంతో అనుబంధం ఉంది. ఆ సినిమాలో నటించిన బండ్ల గణేష్ పరిటాల రవితో సన్నిహితంగా ఉండే వారు. ఆ రోజులను గణేష్ మరోసారి గుర్తు చేసుకున్నారు. పరిటాల రవితో అనుబంధాన్ని మరువలేనిదని గణేష్ అన్నారు.

## ఘనంగా ఎస్వీఈఎస్ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్ ఫౌండర్ కుర్లి సుజాత 3వ వర్ధంతి

### అమ్మ ఒడి వృద్ధాశ్రమంలో అన్నదానం





అనంతపురం, కదిలించే వార్త, ఆగస్టు 21 :ఎస్వీఈఎస్ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్ ఫౌండర్ కుర్లి సుజాత గారి వర్ధంతి ని అమ్మ ఒడి వృద్ధాశ్రమంలో ఘనంగా నిర్వహించారు అంతకుముందు ఎస్వీఈఎస్ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూట్ లో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె కాలేజీకి చేసిన సేవలను స్మరించుకున్నారు. ఆ తర్వాత ఎస్కే యూనివర్సిటీలో ఉన్న అమ్మ ఒడి వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ కాలేజ్ ఆఫ్ నర్సింగ్ కరస్పాండెంట్ సతీష్ కుమార్, డైరెక్టర్ రేవంత్ యాదవ్, శ్రీ వెంకటేశ్వర కాలేజ్ ఆఫ్ ఫిజియోథెరపీ ప్రిన్సిపాల్ లక్ష్మీనారాయణ, కాలేజీ అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు , కాలేజీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వడ్డెర్లకు మొట్టమొదటిసారిగా ఎమ్మెల్సీ

### -- ఘన స్వాగతం పలికిన వడ్డెర్లు

అనంతపురం, కదిలించే వార్త, ఆగస్టు 21 :

నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్సీ దళవాయి రమాదేవి, ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ , ఎంపీ అంబికా లక్ష్మీనారాయణలు అనంతపురం నగరంలో జరిగిన రోడ్ షో ... పెద్ద ఎత్తున వడ్డెర్లు, టిడిపి కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు



# ఇటుకలపల్లి పోలీసుల చోరీ కేసు ఛేదన..!

## ముగ్గురు అరెస్ట్.. బంగారు ఆభరణాలు, మొబైల్, బైక్ స్వాధీనం






అనంతపురం, ఎస్కేయూ క్రైమ్, కదిలించే వార్త, ఆగస్టు 21 :

అనంతపురం జిల్లాలోని ఇటుకలపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన చోరీ కేసును పోలీసులు ఛేదించారు. ఈ కేసులో ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసి, వారి వద్ద నుంచి చోరీకి సంబంధించిన బంగారు ఆభరణాలు, మొబైల్ ఫోన్‌తో పాటు ఒక మోటార్ సైకిల్‌ను స్వాధీనం చేసుకున్నారు.పోలీసుల వివరాల ప్రకారం.. ఈ కేసుకు సంబంధించి గత నెల 17వ తేదీన ఫిర్యాదు అందింది. అనంతపురం రూరల్ మండల పరిధిలోని ఓ ఇంట్లో సుమారు 156 గ్రాముల బంగారు ఆభరణాలను గుర్తు తెలియని వ్యక్తులు చోరీ చేసినట్లు ఫిర్యాదు నమోదైంది. బాధితుల ఫిర్యాదు మేరకు ఇటుకలపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.దర్యాప్తులో భాగంగా పోలీసులు సీసీ కెమెరాలు, ఇతర ఆధారాలను పరిశీలించి నిందితుల ఆచూకీ గుర్తించారు. ఈ క్రమంలో ఈరోజు ఉదయం సుమారు 7:30 గంటల సమయంలో ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు.వారి వద్ద నుంచి సుమారు 5 తులాల బంగారు ఆభరణాలు, ఒక మొబైల్ ఫోన్, ఒక మోటార్ సైకిల్ స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. మొత్తం చోరీకి గురైన ఆభరణాల్లో ఇంకా సుమారు 91.846 గ్రాముల బంగారు ఆభరణాలను రికవరీ చేయాల్సి ఉందని పోలీసులు వెల్లడించారు.ఈ కేసు దర్యాప్తులో భాగంగా ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసినట్లు పోలీసులు తెలిపారు. కేసును ఛేదించడంలో పోలీసుల సమన్వయంతో పాటు దర్యాప్తు బృందం కీలకంగా వ్యవహరించింది అన్నారు.

## అసిస్టెంట్ రిజిస్ట్రార్ గా పదోన్నతి పొందిన మల్కారి ఆలూరు లక్ష్మణ రావు ని ఘనంగా సత్కరించిన రిజర్వేషన్ ఎంప్లాయీస్ ఫెడరేషన్







అనంతపురం, ఎస్కేయూ, కదిలించే వార్త, ఆగస్టు 21 :

అనంతపురం జిల్లా కేంద్రంలో ఉన్న రోడ్లు భవనాల శాఖ గెస్ట్ హౌస్ లో శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలో అసిస్టెంట్ రిజిస్ట్రార్ గా పదోన్నతి పొందిన మల్కారి ఆలూరు లక్ష్మణ రావు ని ఘనంగా సత్కరించిన రిజర్వేషన్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్ర , గౌరవ అధ్యక్షుడు వీ.ఐ నాగభూషణం, రాష్ట్ర నాయకులు వలిగొండ రామకృష్ణ, బి. సి.ఉద్యోగసంఘం జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు, బి. సి.ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు మాధవరావు తదితరులు లక్ష్మణ రావు బి. సి.లకు, రిజర్వేషన్ వర్గాల వారికి చేసిన సేవలను కొనియాడుతూ యూనివర్సిటీ లో బి. సి.ల కొరకు విశేషమైన సేవలు అందిస్తూ యూనివర్సిటీలో మహాత్మా జ్యోతి రావు పూలే విగ్రహం ఏర్పాటు చేసిన నాయకులు లక్ష్మణ రావు ఈ సందర్భాన్ని పురస్కరించుకొని యూనివర్సిటీ ఉపకులపతి ఆచార్య ఎన్.వి.ఆర్.జ్యోతి కుమార్ ని, రిజిస్ట్రార్ డా. ఈ.రమేష్ బాబు ని, రెక్టర్ ఆచార్య. బి.అనిత కి ధన్యవాదములు తెలిపారు.

## ఎమ్మెల్సీ దలవాయి రమాదేవి కి శుభాకాంక్షలు తెలియజేసిన ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ





అనంతపురం, కదిలించే వార్త, ఆగస్టు 21 :

నూతనంగా ఎమ్మెల్సీగా ఎన్నికై ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం తొలిసారిగా అనంతపురం విచ్చేసిన శ్రీమతి దలవాయి రమాదేవి ని కరిడికొండలో కలిసి హృదయపూర్వక అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశాను.అమ్మవారి దర్శనం అనంతరం నిర్వహించిన ర్యాలీలో పాల్గొనడం జరిగింది.బీసీ మహిళకు, రాయలసీమ ప్రాంతానికి ఎమ్మెల్సీ పదవి కేటాయించడం ద్వారా గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు బీసీలకు పెద్దపీట వేశారని, ఎన్నికల సమయంలో ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారని ఈ సందర్భంగా తెలియజేశాను.వెనుకబడిన అనంతపురం జిల్లాకు ప్రాధాన్యత కల్పిస్తూ శ్రీమతి దలవాయి రమాదేవి కి ఎమ్మెల్సీ పదవి ఇవ్వడం కూటమి ప్రభుత్వ బీసీల పట్ల ఉన్న నిబద్ధతకు నిదర్శనం.ఎమ్మెల్సీగా బాధ్యతలు చేపట్టిన రమాదేవి అనంతపురం జిల్లా అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి అంకితభావంతో కృషి చేయాలని ఆకాంక్షిస్తున్నాను. అనంతపురం జిల్లాను మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు మనమంతా కలిసి పనిచేద్దాం. ఈ కార్యక్రమంలో అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే శ్రీ దగ్గుపాటి ప్రసాద్, స్థానిక నాయకులు, కార్యకర్తలు, వివిధ పార్టీల ముఖ్య నాయకులు, వడ్డే సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వన్యప్రాణుల సంరక్షణ, భక్తుల భద్రతకు రోబోట్ డాగ్ వినియోగంపై పరిశీలన

### తిరుమల అటవీ ప్రాంతాల్లో రియల్‌టైమ్ మానిటరింగ్‌కు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం

తిరుమల తిరుపతి, కదిలించే వార్త, ఆగస్టు 21 :

తిరుమలలో వన్యప్రాణుల కదలికలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించడంతోపాటు భక్తుల భద్రతను మరింత పటిష్టం చేసేందుకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించే దిశగా టీటీడీ చర్యలు చేపడుతోంది.ఇందులో భాగంగా గురువారం తిరుమలలోని పద్మావతి అతిథి గృహం వద్ద క్వాడ్రుపెడ్ రోబోట్ (నాలుగు కాళ్ల రోబోట్ డాగ్) పనితీరును టీటీడీ అదనపు ఈవో శ్రీ సి.హెచ్.వెంకయ్య చౌదరి అధికారులతో కలిసి పరిశీలించారు. అటవీ ప్రాంతాల్లో మనుషులు వెళ్లడానికి ఇబ్బందికరమైన, ప్రమాదకరమైన ప్రాంతాల్లో వన్యప్రాణుల కదలికలను పర్యవేక్షించేందుకు ఈ రోబోట్‌ను వినియోగించే అవకాశాలపై వివరాలు తెలుసుకున్నారు.ఈ రోబోట్‌లో ఆప్టికల్ కెమెరా, థర్మల్ ఇమేజింగ్ కెమెరా, 360 డిగ్రీల లైడార్, వివిధ సెన్సార్లు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ తదితర ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉన్నాయి. వీటి సహాయంతో చీకటి, పొగమంచు వంటి పరిస్థితుల్లోనూ వన్యప్రాణుల కదలికలను గుర్తించి పర్యవేక్షించే అవకాశం ఉంటుంది.రోబోట్‌లోని ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వ్యవస్థ పెద్ద జంతువులు, మనుషులు, వాహనాలు, పశువులను గుర్తించి వర్గీకరించే సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది. వన్యప్రాణుల కదలికలను గుర్తించినప్పుడు జియో-ట్యాగ్డ్ అలర్ట్‌ను పంపడంతోపాటు లైవ్ వీడియో, థర్మల్ ఫీడ్‌ను కంట్రోల్ రూమ్,



పెట్రోలింగ్ సిబ్బందికి అందించే విధంగా వ్యవస్థను వినియోగించే అవకాశాలను పరిశీలించారు.ముఖ్యంగా అలిపిరి--తిరుమల కాలిబాటకు ఆనుకుని ఉన్న అటవీ ప్రాంతాల్లో చిరుతలు, ఇతర వన్యప్రాణుల సంచారాన్ని ముందుగానే గుర్తించి భక్తులను అప్రమత్తం చేయడంతోపాటు, అటవీ, విజిలెన్స్, భద్రతా సిబ్బంది వేగంగా స్పందించేందుకు ఈ సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగపడుతుంది.వన్యప్రాణులు భక్తుల రాకపోకల ప్రాంతం వైపు వచ్చినప్పుడు రోబోట్‌లోని సౌండ్, లైట్ యూనిట్లను ఉపయోగించి ఎలాంటి భౌతిక తాకిడి లేకుండా వాటిని తిరిగి అటవీ ప్రాంతం వైపు మళ్లించే అవకాశాన్ని కూడా పరిశీలించారు. తద్వారా మనుషులు--వన్యప్రాణుల మధ్య ప్రత్యక్ష ఘర్షణకు అవకాశముండదు.ఈ రోబోట్ ఇప్పటికే అమల్లో ఉన్న కెమెరా ట్రాప్‌లు, ఫుట్ పెట్రోలింగ్, అటవీ సిబ్బంది నిఘా వ్యవస్థలకు ప్రత్యామ్నాయంగా కాకుండా, వాటికి అదనంగా మొబైల్ మానిటరింగ్ వ్యవస్థగా పనిచేసేలా వినియోగించే ఆస్కారం ఉంటుంది. అవసరాన్ని బట్టి వన్యప్రాణుల కదలికలు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో దీనిని త్వరగా మోహరించే వీలుంటుంది.అటవీ ప్రాంతాల్లో రోబోట్ ద్వారా సేకరించే వీడియో, థర్మల్ చిత్రాలు, వన్యప్రాణుల కదలికలకు సంబంధించిన సమాచారాన్ని విశ్లేషించడం ద్వారా వాటి సంచారాన్ని మరింత సమర్థవంతంగా అర్థం చేసుకుని, అవసరమైన ప్రాంతాల్లో సిబ్బంది పెట్రోలింగ్ సమయాలు, నిఘాను మెరుగుపరచే అవకాశాలు మెరుగుపడతాయి.

# ప్రెస్ క్లబ్ సభ్యత్వ నమోదులో మార్పు

## - ఈ నెల (ఆగస్టు) 24 నుంచి 27వ తేదీ వరకు సభ్యత్వ రుసుం స్వీకరణ



అనంతపురం, ప్రెస్ క్లబ్, కదిలించే వార్త, ఆగస్టు 21 :

అడ్ హక్ కమిటీ తొలుత నిర్ణయించిన మేరకు 21-08-2026 (శుక్రవారం) నుంచి స్వీకరించాల్సి ఉన్న అనంతపురం ప్రెస్ క్లబ్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని వాయిదా వేయడం జరిగింది. తాజా సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపడతామని గత మీటింగ్ లో అధ్యక్షుడు పయ్యావుల ప్రవీణ్, ప్రధాన కార్యదర్శి రేపటి రామాంజనేయులు, మెజారిటీ ఈసీ సభ్యుల సమక్షంలో చర్చించి నిర్ణయించాము. మెజార్టీ సభ్యులు ఆమోదం మేరకే ఈ శుక్రవారంఏ21వ తేదీ సభ్యత్వ నమోదు కార్యక్రమం శ్రీకారం చేపడదామని కమిటీలో ఏకగ్రీవ తీర్మానం చేసిన విషయం విదితమే. సభ్యత్వం నమోదుకు ముందు ఈసీ మెంబర్స్ సమావేశమవుదామని రెండు రోజుల క్రితం కూడా ఈసీ సభ్యుల గ్రూప్ లో మెసేజ్ చేయడం జరిగింది. ఈరోజుఏ21 ఆగస్టు 2026 వ తేదీ మీటింగ్ కు అధ్యక్షుడు పయ్యావుల ప్రవీణ్, ప్రధాన కార్యదర్శి రేపటి రామాంజనేయులు నుంచి ఎలాంటి రెస్పాన్స్ రాకపోగా, ఇరువురు కూడా గైర్హాజరయ్యారు. మిగతా మెజారిటీ ఈసీ సభ్యులు ఐదుగురు సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆగస్టు 24వ తేదీ సోమవారం నుంచి ఆగస్టు 27తేది గురువారం వరకు నాలుగు రోజులు పాటు ప్రెస్ క్లబ్ లో సభ్యత్వం నమోదు చేసేందుకు మెజార్టీ ఈసి సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. కనుక జర్నలిస్ట్ సోదరులు ప్రెస్ క్లబ్ సభ్యత్వాలు స్వీకరించాల్సిందిగా ప్రెస్ క్లబ్ తాత్కాలిక ఈసీ కమిటీ మెంబర్స్ విజ్ఞప్తి.ఉపాధ్యక్షుడు మల్లెబోయిన రామాంజనేయులు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సభ్యులు అనిల్ కుమార్ రెడ్డి(కోశాధికారి), కేపీ కుమార్, లక్ష్మీనారాయణ, శ్రీకృష్ణ పాల్గొన్నారు.

# బీసీలకు 34 శాతం రిజర్వేషన్లపై హర్షం వ్యక్తం చేసిన టిడిపి రాష్ట్ర కార్యదర్శి వడ్డే సిమెంట్ పోలన్న



పత్తికొండ, కదిలించే వార్త, ఆగస్టు 21 :

బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించే అంశాన్ని రాష్ట్ర కేబినెట్ ఆమోదించడంపై పత్తికొండ నియోజకవర్గ పరిశీలకులు, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వడ్డే సిమెంట్ పోలన్న హర్షం వ్యక్తం చేశారు.పత్తికొండ పట్టణంలోని రెండో క్లస్టర్లో గురువారం నిర్వహించిన ఇంటింటి ప్రచార కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు నాయకత్వంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వడ్డే సిమెంట్ పోలన్న ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలుసుకుని వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కార్యకర్తలు, నాయకులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఈ సందర్భంగా పోలన్న మాట్లాడుతూ.. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో బీసీలకు 24 శాతం రిజర్వేషన్లు మాత్రమే కల్పించారని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం బీసీలకు పెద్దపీట వేస్తూ 34 శాతం రిజర్వేషన్లకు కేబినెట్లో ఆమోదం తెలపడం చారిత్రాత్మక నిర్ణయమని పేర్కొన్నారు. బీసీలకు సామాజిక, రాజకీయ ప్రాధాన్యత కల్పించడంలో కూటమి ప్రభుత్వం మరోసారి తన చిత్తశుద్ధిని నిరూపించిందన్నారు.బీసీలకు న్యాయం చేసే విషయంలో తెలుగుదేశం పార్టీ ముందుంటుందని పోలన్న కొనియాడారు. రానున్న పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల్లో కూడా బీసీలకు సముచిత ప్రాధాన్యత లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, వార్డు మెంబర్లు, కౌన్సిలర్లు తదితర స్థానాల్లో బీసీలకు మంచి అవకాశాలు కల్పిస్తారని పేర్కొన్నారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం బీసీల సంక్షేమం, రాజకీయ సాధికారతకు కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. బీసీలకు 34 శాతం రిజర్వేషన్లకు కేబినెట్ ఆమోదం లభించడం పట్ల బీసీ వర్గాలు, టీడీపీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నాయని అన్నారు. ఇంటింటి ప్రచారంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, బీసీ సంఘాల ప్రతినిధులు పాల్గొని కూటమి ప్రభుత్వ విధానాలను ప్రజలకు వివరించారు. ప్రజల నుంచి మంచి స్పందన లభించడంతో టీడీపీ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది.

# నిస్వార్థంతో పనిచేసుకుంటూ ముందుకు వెళుతున్న కే హెచ్ ఫౌండేషన్ లో

## ఎం సుధాకర్-లెక్చరర్ అను నాకు

అనంతపురం, కదిలించే వార్త, ఆగస్టు 21 :ఉమ్మడి అనంతపురంజిల్లాకోకన్వీనర్ గా అవకాశం కల్పించిన కే హెచ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఎండి నాగభూషణ్ కి మరియు జిల్లా కన్వీనర్ రోలర్ నాగరాజు కి అభినందనలు తెలియజేస్తున్నాం అలాగేకేహెచ్ ఫౌండేషన్ లో నాకు అవకాశం కల్పించినందుకు ఆ నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని తెలుపుతున్నాను



# ఘనంగా జరిగిన కొల్హాపూర్ మహాలక్ష్మిఅమ్మవారిఒడి బియ్యం కార్యక్రమం

-5 మంది సుహాసిని లకు వడిబియ్యం కార్యక్రమం

- సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో 54 శుక్రవారాలు జరగనున్న శుభంకరి అమ్మవార్ల ఒడిబియ్యంకార్యక్రమం, చెరువు కట్టమీద వెలిసిన శ్రీ కొల్హాపూర్ మహాలక్ష్మి దేవాలయంలోకార్యక్రమం

-మహాలక్ష్మి అమ్మ వారికి 23 వారం ఘనంగా జరిగింది.











అనంతపురం, కదిలించే వార్త, ఆగస్టు 21 :పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొని లలితా సహస్రనామ పారాయణం నిమ్మకాయ , దీపాలతో పూజ ఖడ్గమాల , మణిదీప వర్ణన, కనకదార శోత్రంమొదలగు పూజలు నిర్వహించారు. అనంతరం శ్రావణ మాసంలో రెండవ శుక్ర పురస్కరించుకొని శ్రీ కొల్లాపూర్ శ్రీ మహాలక్ష్మి అమ్మవారికి మహిళలు పెద్ద ఎత్తున మహిళలు పాల్గొని ఓడి బియ్యం పెట్టీనారు. శ్రావణమాసం రెండవ శుక్రవారం 5 మంది సుహాసినిలకు ఒడి బియ్యం కార్యక్రమం నిర్వహించా మనీ సాయి ట్రస్ట్ అధ్యక్షుడు డా విజయ సాయికుమార్ తెలిపారు54 వారాలకు ఆర్థిక సహాయాన్ని శ్రీమతి రుక్మిణి సాయి ట్రస్ట్ అధ్యక్షుడు విజయ సాయికుమార్ మాతృమూర్తిఆర్థిక సాయం అందిస్తున్నారు .ఆలయ నిర్వాకులు సుశీలమ్మ కార్యక్రమాన్ని శాస్తోతంగానిర్వహించినారనీ సాయి ట్రస్ట్ అధ్యక్షుడు విజయ సాయికుమార్ తెలిపారు.ఈ కార్యక్రమంలో సేవకర్త రుక్మిణీ,సాయి ట్రస్ట్ బృందం రాఘవేంద్ర,నరేష్, శ్వేత శ్యామల,భువన, పల్లవి లక్ష్మి అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# నూతన ఎమ్మెల్సీ రమాదేవికి జిల్లాలో ఘన స్వాగతం

-బాట్ల సుంకులమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు

-ఎమ్మెల్యే దగ్గుపాటి, ఎంపీ అంబికాతో కలిసి నగరంలో భారీ ర్యాలీ

-బీసీల్లో అట్టడుగు వర్గానికి చెందిన నాకు అవకాశం ఇచ్చారు.. రమాదేవి

-వడ్డెర్ల సమస్యలపై చట్ట సభలో వాణి వినిపిస్తానన్న రమాదేవి

-పార్టీలో క్రమశిక్షణగా, బాధ్యతగా పని చేస్తే పదవులు వస్తాయి..ఎమ్మెల్యే దగ్గుపాటి

-బీసీలంటే టీడీపీ.. టీడీపీ అంటే బీసీలన్న దగ్గుపాటి

-అనంతపురం, బీసీలపై సీఎం చంద్రబాబుకు ప్రత్యేక అభిమానం.. ఎంపీ అంబికా
















అనంతపురం, కదిలించే వార్త, ఆగస్టు 21 :

నూతన ఎమ్మెల్సీ వడ్డె దళవాయి రమాదేవికి అనంతపురం జిల్లాలో ఘన స్వాగతం లభించింది. ఎవరూ ఊహించని విధంగా గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ స్థానాన్ని దక్కించుకున్న రమాదేవి.. తొలిసారి జిల్లాకు వచ్చిన సందర్భంగా వడ్డెర్లు, బీసీలు, టీడీపీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. ముందుగా ఆమె ఎమ్మెల్యే దగ్గుపాటి, ఎంపీ అంబికా, కుటుంబ సభ్యులతో కలిసి గుత్తి లోని బాట్ల సుంకులమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అక్కడి నుంచి వడ్డెర్లు, బీసీ నేతలతో కలసి అనంతపురం నగరానికి వచ్చారు. తపోవనం వద్ద వడ్డెర్లు, బీసీలు భారీ గజమాలతో స్వాగతం చెప్పారు. అనంతరం ఎమ్మెల్యే దగ్గుపాటి, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణతో కలిసి నగరంలో భారీ ప్రదర్శన నిర్వహించారు. సప్తగిరి సర్కిల్, టవర్ క్లాక్ మీదుగా ఎన్టీఆర్ విగ్రహం వరకు ర్యాలీ సాగింది. ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఎమ్మెల్యే, ఎంపీతో కలిసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్సీ రమాదేవి మాట్లాడుతూ బీసీల్లో అట్టడుగున ఉన్న వడ్డెర కులానికి చెందిన నాకు ఎమ్మెల్సీగా అవకాశం కల్పించారన్నారు. ఇందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. సామాన్య క్లస్టర్ ఇన్ ఛార్జిగా ఉన్న నాకు ఈ అవకాశం రావడంలో ఎమ్మెల్యే దగ్గుపాటి కృషి ఎంతో ఉందని.. ఆయనకు ఎప్పటికీ రుణపడి ఉంటానన్నారు. నా వడ్డెర కులస్థులు నా వెన్నంటే ఉండి ప్రోత్సహించారని.. కచ్చితంగా వారి కోసం పని చేస్తానని ఆమె చెప్పారు. వారికి ఏ కష్టం ఆడబిడ్డగా ముందుంటానని.. చట్టసభలో మా వాణి వినిపిస్తానని చెప్పారు. మరోవైపు ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ అనంతపురం ఆడబిడ్డకు ఎమ్మెల్సీగా అవకాశం రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. బీసీలంటే టీడీపీ.. టీడీపీ అంటే బీసీలన్నది మరోసారి నిరూపించారన్నారు. రమాదేవి గతంలో యూనిట్ ఇన్ ఛార్జిగా, అంగన్వాడీ సంఘం పార్లమెంట్ అధ్యక్షురాలిగా పని చేశారన్నారు. ఒకటిన్నర సంవత్సరం నుంచి క్లస్టర్ ఇన్ ఛార్జిగా ఎంతో కష్టపడి పని చేస్తున్నారన్నారు. ఏపని ఇచ్చినా వందశాతం పూర్తి చేస్తున్నారన్నారు. డోర్ టూ డోర్ కార్యక్రమం కూడా 95శాతం పూర్తి చేశారన్నారు. పార్టీలో క్రమశిక్షణ, బాధ్యతగా ఉంటే ఎవరికైనా పదవులు వస్తాయని చెప్పడానికి రమాదేవి నిదర్శనం అన్నారు. బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 34శాతం రిజర్వేషన్లతో పాటు 38వేల కోట్ల బడ్జెట్ లో కేటాయించారన్నారు. ఇటు ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ గవర్నర్ కోటాలో రెండు ఎమ్మెల్సీలు ఉంటే అందులో బీసీలకు ఒకరికి అవకాశం ఇచ్చారన్నారు. మొదటి నుంచి అనంతపురంపై ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రత్యేకమైన అభిమానం ఉందన్నారు. అందులో భాగంగా ఈసారి బీసీ మహిళకు ఎమ్మెల్సీ అన్నది చిన్న విషయం కాదన్నారు. ఒక సామాన్య క్లస్టర్ ఇన్ ఛార్జి వడ్డెర కులానికి చెందిన మహిళకు పిలిచి అవకాశం ఇచ్చారన్నారు. గతంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ వడ్డెర్లకు ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నారన్నారు. ఇప్పటికే పట్టణాల్లో 33.33శాతం, గ్రామాల్లో 34శాతం స్థానిక సంస్థల్లో బీసీలకు అవకాశం కల్పించారన్నారు. మేమంతా ఐకమత్యంగా చట్టసభల్లో పని చేసి.. ప్రభుత్వానికి మంచి పేరు తీసుకొస్తామని ఎంపీ అంబికా తెలిపారు.



## అప్పుడు 59.. ఇప్పుడు గుండు సున్నా..

## హీరో అనుకుంటే జీరో అయ్యాడేంట్రా.. ఈ తోపు బౌలర్ ఎవరంటే.?



పెర్త్ టెస్ట్ దద్దరిల్లిపోయింది. తొలి రోజు బౌలర్లు ఊచకోత కోశారు. అటు స్టార్క్.. ఇటు బెన్ స్టోక్స్.. విరుచుకుపడ్డారు. ఒకరు ఏడు వికెట్లు తీయగా.. ఇంకొకరు ఐదు వికెట్లు పడగొట్టాడు. మరి ఆ వివరాలు ఏంటో ఇప్పుడు ఈ స్టోరీలో తెలుసుకుందామా మరి. జట్టుకు ప్రధాన బౌలర్‌గా రాణించాలంటే.. అందరి పని కాదు. ఎంత తోపు బౌలర్ అయినప్పటికీ.. ఎప్పుడోకప్పుడు ఫెయిల్ అవ్వాల్సిందే. సరిగ్గా ఇక్కడొక బౌలర్ కూడా అంతే.! ప్రధాన బౌలర్లలో ఒకరు గాయం కారణంగా వైదొలిగిన ప్లేస్‌లో వచ్చి.. అద్భుతంగా రాణించాడు. ఇప్పుడు మెయిన్ బౌలర్‌గా మారి.. అట్టర్ ఫ్లాప్ అయ్యాడు. మరి అతడెవరో కాదు.. స్కాట్ బోలాండ్. పెర్త్ వేదికగా ఇంగ్లాండ్, ఆస్ట్రేలియా మధ్య యాషెస్ సిరీస్ మొదలైంది. ఈ సిరీస్ మొదటి మ్యాచ్‌లో ఆసీస్ పేస్ ద్వయం ప్యాట్ కమిన్స్, జోష్ హెజిల్‌వుడ్ దూరమయ్యారు. ఇక హెజిల్‌వుడ్ స్థానంలో జట్టులోకి వచ్చిన బోలాండ్.. ప్రధాన బౌలర్‌గా తన కోటా మొదలుపెట్టాడు. అయితే ఎప్పటిలానే ఈసారి కూడా అదరగొడతాడని అందరూ అనుకుంటే.. బొక్కబోర్లాపడ్డాడు. 10 ఓవర్లు వేస్తే.. వికెట్ తీయకుండా 62 పరుగులు ఇచ్చాడు. మిగిలిన బౌలర్లు.. మరీ ముఖ్యంగా స్టార్క్.. తన కెరీర్ బెస్ట్ నమోదు చేశాడు. 58 పరుగులిచ్చి 7 వికెట్లు పడగొట్టాడు. ఇదిలా ఉంటే.. యాషెస్ టెస్ట్ మొదటి రోజు ఇంగ్లాండ్ 172 పరుగులకు ఆలౌట్ కాగా.. ఆస్ట్రేలియా 9 వికెట్లు నష్టపోయి 123 పరుగులు చేసింది. అటు ఆస్ట్రేలియా బౌలర్లలో స్టార్క్ ఏడు వికెట్లు పడగొట్టగా.. ఇంగ్లాండ్ కెప్టెన్ బెన్ స్టాక్స్ ఐదు వికెట్లు తీశాడు. ఇదిలా ఉంటే.. కమిన్స్, హెజిల్‌వుడ్, స్టార్క్‌లో ఒకరు లేని సమయంలో జట్టులోకి వచ్చే బొలాండ్.. వచ్చిన ప్రతీసారి వికెట్లు పడగొట్టాడు. అలా 24 ఇన్నింగ్స్‌లలో 15.52 యావరేజ్‌తో 59 వికెట్లు పడగొట్టాడు. ఇక కొత్త బంతితో అయితే 4 ఇన్నింగ్స్‌లలో 46 యావరేజ్‌తో 3 వికెట్లు తీశాడు.

## ఇది క్రికెట్ మ్యాచ్ కాదు మామ

## వికెట్ల పండుగ..బౌలర్ల దెబ్బకు బ్యాట్స్‌మెన్ బెంబేలు



సుదీర్ఘకాలంగా క్రికెట్ అభిమానులను ఉర్రూతలూగించే యాషెస్ సిరీస్‌లో తొలి టెస్ట్ మ్యాచ్ పెర్త్ లో ప్రారంభమైంది. మొదటి రోజు ఆటలోనే ఈ మ్యాచ్ అభిమానులను థ్రిల్‌కు గురిచేసింది. ఒకే రోజు ఏకంగా 19 వికెట్లు నేలకూలాయి. ఈ రోజు ఆట మొత్తం ఫాస్ట్ బౌలర్ల ఆధిపత్యం నడిచింది. 1: సుదీర్ఘకాలంగా క్రికెట్ అభిమానులను ఉర్రూతలూగించే యాషెస్ సిరీస్‌లో తొలి టెస్ట్ మ్యాచ్ పెర్త్ లో ప్రారంభమైంది. మొదటి రోజు ఆటలోనే ఈ మ్యాచ్ అభిమానులను థ్రిల్‌కు గురిచేసింది. ఒకే రోజు ఏకంగా 19 వికెట్లు నేలకూలాయి. ఈ రోజు ఆట మొత్తం ఫాస్ట్ బౌలర్ల ఆధిపత్యం నడిచింది. ఆస్ట్రేలియా పేసర్ మిచెల్ స్టార్క్ ఇంగ్లండ్‌ను కూల్చగా ఆ తర్వాత ఇంగ్లండ్‌కు చెందిన బెన్ స్టోక్స్ ఆస్ట్రేలియాను కోలుకోలేని దెబ్బ కొట్టాడు. తొలి రోజు ఆట ముగిసే సమయానికి ఆస్ట్రేలియా 9 వికెట్లు కోల్పోయి 123 పరుగులు చేసింది. ఇంగ్లండ్ స్కోరు కంటే ఇంకా 49 పరుగులు వెనుకబడి ఉంది. టాస్ గెలిచిన ఇంగ్లండ్ జట్టు ముందుగా బ్యాటింగ్ ఎంచుకుంది. కానీ ఆ నిర్ణయం బెడిసికొట్టింది. ఆస్ట్రేలియా పేసర్ మిచెల్ స్టార్క్ మొదటి రోజు, మొదటి ఓవర్ చివరి బంతికే జాక్ క్రాలీని డకౌట్ చేసి ఇంగ్లండ్‌ను దెబ్బ తీశాడు. ఇంగ్లండ్ 39 పరుగులకే 3 వికెట్లు కోల్పోయింది. ఆ తర్వాత ఓలీ పోప్ (46 పరుగులు), హ్యారీ బ్రూక్ (52 పరుగులు) మధ్య 55 పరుగుల భాగస్వామ్యం కొంత ఊరటనిచ్చింది. 5 వికెట్లకు 160 పరుగులు చేసి పటిష్ట స్థితిలో ఉన్న ఇంగ్లండ్, హ్యారీ బ్రూక్ 51 పరుగుల వద్ద ఔట్ అయిన తర్వాత ఒక్కసారిగా కుప్పకూలింది. తరువాత 12 పరుగుల్లోనే మిగిలిన ఐదు వికెట్లు కోల్పోయి, ఇంగ్లండ్ మొదటి ఇన్నింగ్స్‌లో కేవలం 172 పరుగులకే ఆలౌట్ అయింది. ఆస్ట్రేలియా తరఫున మిచెల్ స్టార్క్ ఒక్కడే 7 వికెట్లు తీసి ఇంగ్లండ్ పతనాన్ని శాసించాడు.

## టీమిండియా బౌలర్లకు చుక్కలు చూపించిన

## బంగ్లాదేశ్.. 18 బంతుల్లో 48 రన్స్ చేసిన మెహరూబ్



రైజింగ్ స్టార్స్ ఆసియా కప్ 2025లో తొలి సెమీ-ఫైనల్ మ్యాచ్?లో బంగ్లాదేశ్ %ూ% జట్టు టీమిండియా %ూ% ముందు భారీ లక్ష్యాన్ని ఉంచింది. మొదట బ్యాటింగ్ చేసిన బంగ్లాదేశ్ నిర్ణీత ఓవర్లలో దూకుడుగా ఆడి భారత్‌కు 195 పరుగుల టార్గెట్‌ను నిర్దేశించింది. చివరి వరకు నిలకడగా ఆడిన హబీబుర్ రెహమాన్ అద్భుతమైన ఇన్నింగ్స్‌తో రాణించగా, ఆఖర్లో వచ్చిన బ్యాట్స్‌మెన్ ఎస్ఎం మెహరూబ్ భారత బౌలర్లకు చుక్కలు చూపించాడు. ౖజింగ్ స్టార్స్ ఆసియా కప్ 2025లో తొలి సెమీ-ఫైనల్ మ్యాచ్?లో బంగ్లాదేశ్ %ూ% జట్టు టీమిండియా %ూ% ముందు భారీ లక్ష్యాన్ని ఉంచింది. మొదట బ్యాటింగ్ చేసిన బంగ్లాదేశ్ నిర్ణీత ఓవర్లలో దూకుడుగా ఆడి భారత్‌కు 195 పరుగుల టార్గెట్‌ను నిర్దేశించింది. చివరి వరకు నిలకడగా ఆడిన హబీబుర్ రెహమాన్ అద్భుతమైన ఇన్నింగ్స్‌తో రాణించగా, ఆఖర్లో వచ్చిన బ్యాట్స్‌మెన్ ఎస్ఎం మెహరూబ్ భారత బౌలర్లకు చుక్కలు చూపించాడు. ముఖ్యంగా మ్యాచ్ చివరిలో బంగ్లాదేశ్ బ్యాటింగ్ చేసిన తీరుతో భారత శిబిరంలో ఆందోళన మొదలైంది.దోహా వేదికగా జరుగుతున్న ఈ మ్యాచ్‌లో ఇండియా కెప్టెన్ జితేష్ శర్మ టాస్ గెలిచి ముందుగా బౌలింగ్ ఎంచుకున్నాడు. అయితే, బంగ్లాదేశ్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 194 పరుగుల భారీ స్కోరు సాధించింది. దీనితో ఫైనల్లో అడుగుపెట్టాలంటే టీమిండియా ముందు 195 పరుగుల భారీ లక్ష్యం ఉంది.టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన బంగ్లాదేశ్ జట్టుకు ఓపెనర్లు

# మామూలు మ్యాచ్ కాదు.. ట్విస్ట్?ల మీద ట్విస్టులు..

# ఆఖరికి వైడ్ బాల్?తో గెలిచి ఫైనల్?కు వెళ్లిన బంగ్లాదేశ




రైజింగ్ స్టార్స్ ఆసియా కప్ 2025లో తొలి సెమీ-ఫైనల్ మ్యాచ్ ఉత్కంఠకు పరాకాష్టగా నిలిచింది. ఈ మ్యాచ్‌ను ఒక సాధారణ క్రికెట్ మ్యాచ్ అని కాకుండా ట్విస్టులు, ఉత్కంఠ, చివరికి ఊహించని ఫలితం ఇచ్చిన డ్రామా సినిమా అని చెప్పవచ్చు. మొదట బ్యాటింగ్ చేసిన బంగ్లాదేశ్ 194 పరుగులు చేయగా, దానికి సమాధానంగా టీమిండియా %ూ% కూడా సరిగ్గా 194 పరుగులే చేసి మ్యాచ్‌ను టై చేసింది. రైజింగ్ స్టార్స్ ఆసియా కప్ 2025లో తొలి సెమీ-ఫైనల్ మ్యాచ్ ఉత్కంఠకు పరాకాష్టగా నిలిచింది. ఈ మ్యాచ్‌ను ఒక సాధారణ క్రికెట్ మ్యాచ్ అని కాకుండా ట్విస్టులు, ఉత్కంఠ, చివరికి ఊహించని ఫలితం ఇచ్చిన డ్రామా సినిమా అని చెప్పవచ్చు. మొదట బ్యాటింగ్ చేసిన బంగ్లాదేశ్ 194 పరుగులు చేయగా, దానికి సమాధానంగా టీమిండియా %ూ% కూడా సరిగ్గా 194 పరుగులే చేసి మ్యాచ్‌ను టై చేసింది. అయితే, సూపర్ ఓవర్ లో మాత్రం భారత్‌కు దారుణ అనుభవం ఎదురైంది. ఆఖరికి ఒకే ఒక్క వైడ్ బాల్ కారణంగా బంగ్లాదేశ్ అద్భుత విజయం సాధించి ఫైనల్‌లోకి అడుగుపెట్టింది. ఈ ఓటమితో టోర్నమెంట్‌లో భారత్ ప్రయాణం ముగిసింది.195 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించడానికి బరిలోకి దిగిన భారత్ %ూ% జట్టుకు ఓపెనర్లు వైభవ్ సూర్యవంశీ, ప్రియాన్ష్ ఆర్య మంచి ఆరంభాన్ని ఇచ్చారు. వైభవ్ సూర్యవంశీ (15 బంతుల్లో 38 రన్స్), ప్రియాన్ష్ ఆర్య (23 బంతుల్లో 44 రన్స్) మెరుపు ఇన్నింగ్స్‌లతో దూసుకుపోయారు. ఆ తర్వాత కెప్టెన్ జితేష్ శర్మ కూడా 23 బంతుల్లో 33 పరుగులు చేసి పోరాడాడు.చివరి 6 బంతుల్లో భారత్‌కు గెలవడానికి 16 పరుగులు అవసరం కాగా, అశుతోష్ మూడవ బంతికి సిక్సర్, నాలుగో బంతికి ఫోర్ కొట్టి ఉత్కంఠను పెంచాడు. ఆఖరి బంతికి హర్ష్ దూబే 3 పరుగులు తీయడంలో విజయం సాధించడంతో స్కోరు 194 పరుగుల వద్ద నిలిచి మ్యాచ్ టై అయింది.మ్యాచ్ టై అవ్వడంతో విజేతను నిర్ణయించడానికి సూపర్ ఓవర్ అనివార్యమైంది. అయితే ఈ చిన్న పోరాటంలో భారత జట్టు దారుణంగా విఫలమైంది. సూపర్ ఓవర్‌లో బ్యాటింగ్‌కు వచ్చిన భారత్ జట్టు తరఫున కెప్టెన్ జితేష్ శర్మ, ఆశుతోష్ శర్మ కనీసం ఒక్క పరుగు కూడా చేయకుండానే తొలి రెండు బంతులకే ఔట్ అయ్యారు. దీంతో భారత ఇన్నింగ్స్ సున్నా పరుగులకే ముగిసింది. కేవలం ఒకే ఒక్క పరుగు లక్ష్యంతో బరిలోకి దిగిన బంగ్లాదేశ్ కూడా సూపర్ ఓవర్ లో తొలి బంతికే యాసిర్ అలీ వికెట్ కోల్పోయింది. అయితే, అదృష్టం బంగ్లాదేశ్ వైపు ఉండటంతో భారత బౌలర్ వేసిన రెండో బంతి వైడ్ అంపైర్ ప్రకటించారు. దీంతో వైడ్ ద్వారా వచ్చిన ఆ ఒక్క పరుగుతో బంగ్లాదేశ్ %ూ% జట్టు ఉత్కంఠభరితమైన ఈ సెమీ-ఫైనల్‌లో విజయం సాధించి నేరుగా ఫైనల్ బెర్త్ ఖాయం చేసుకుంది. గుర్జప్నీత్ సింగ్ 2 వికెట్లు తీసినా వైభవ్ సూర్యవంశీ (38), ప్రియాన్ష్ ఆర్య (44), జితేష్ (33) బాగా ఆడినా చివరికి సూపర్ ఓవర్‌లో వైడ్ బాల్ రూపంలో వచ్చిన అదృష్టం బంగ్లాదేశ్‌ను గెలిపించింది. మామూలు మ్యాచ్ కాదు.. ట్విస్ట్?ల మీద ట్విస్టులు.. ఆఖరికి వైడ్ బాల్?తో గెలిచి ఫైనల్?కు వెళ్లిన బంగ్లాదేశ్ రైజింగ్ స్టార్స్ ఆసియా కప్ 2025లో తొలి సెమీ-ఫైనల్ మ్యాచ్ ఉత్కంఠకు పరాకాష్టగా నిలిచింది. ఈ మ్యాచ్‌ను ఒక సాధారణ క్రికెట్ మ్యాచ్ అని కాకుండా ట్విస్టులు, ఉత్కంఠ, చివరికి ఊహించని ఫలితం ఇచ్చిన డ్రామా సినిమా అని చెప్పవచ్చు. మొదట బ్యాటింగ్ చేసిన బంగ్లాదేశ్ 194 పరుగులు చేయగా, దానికి సమాధానంగా టీమిండియా %ూ% కూడా సరిగ్గా 194 పరుగులే చేసి మ్యాచ్‌ను టై చేసింది. రైజింగ్ స్టార్స్ ఆసియా కప్ 2025లో తొలి సెమీ-ఫైనల్ మ్యాచ్ ఉత్కంఠకు పరాకాష్టగా నిలిచింది. ఈ మ్యాచ్‌ను ఒక సాధారణ క్రికెట్ మ్యాచ్ అని కాకుండా ట్విస్టులు, ఉత్కంఠ, చివరికి ఊహించని ఫలితం ఇచ్చిన డ్రామా సినిమా అని చెప్పవచ్చు. మొదట బ్యాటింగ్ చేసిన బంగ్లాదేశ్ 194 పరుగులు చేయగా, దానికి సమాధానంగా టీమిండియా %ూ% కూడా సరిగ్గా 194 పరుగులే చేసి మ్యాచ్‌ను టై చేసింది. అయితే, సూపర్ ఓవర్ లో మాత్రం భారత్‌కు దారుణ అనుభవం ఎదురైంది. ఆఖరికి ఒకే ఒక్క వైడ్ బాల్ కారణంగా బంగ్లాదేశ్ అద్భుత విజయం సాధించి ఫైనల్‌లోకి అడుగుపెట్టింది. ఈ ఓటమితో టోర్నమెంట్‌లో భారత్ ప్రయాణం ముగిసింది.195 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించడానికి బరిలోకి దిగిన భారత్ %ూ% జట్టుకు ఓపెనర్లు వైభవ్ సూర్యవంశీ, ప్రియాన్ష్ ఆర్య మంచి ఆరంభాన్ని ఇచ్చారు. వైభవ్ సూర్యవంశీ (15 బంతుల్లో 38 రన్స్), ప్రియాన్ష్ ఆర్య (23 బంతుల్లో 44 రన్స్) మెరుపు ఇన్నింగ్స్‌లతో దూసుకుపోయారు. ఆ తర్వాత కెప్టెన్ జితేష్ శర్మ కూడా 23 బంతుల్లో 33 పరుగులు చేసి పోరాడాడు.చివరి 6 బంతుల్లో భారత్‌కు గెలవడానికి 16 పరుగులు అవసరం కాగా, అశుతోష్ మూడవ బంతికి సిక్సర్, నాలుగో బంతికి ఫోర్ కొట్టి ఉత్కంఠను పెంచాడు. ఆఖరి బంతికి హర్ష్ దూబే 3 పరుగులు తీయడంలో విజయం సాధించడంతో స్కోరు 194 పరుగుల వద్ద నిలిచి మ్యాచ్ టై అయింది.మ్యాచ్ టై అవ్వడంతో విజేతను నిర్ణయించడానికి సూపర్ ఓవర్ అనివార్యమైంది. అయితే ఈ చిన్న పోరాటంలో భారత జట్టు దారుణంగా విఫలమైంది. సూపర్ ఓవర్‌లో బ్యాటింగ్‌కు వచ్చిన భారత్ జట్టు తరఫున కెప్టెన్ జితేష్ శర్మ, ఆశుతోష్ శర్మ కనీసం ఒక్క పరుగు కూడా చేయకుండానే తొలి రెండు బంతులకే ఔట్ అయ్యారు. దీంతో భారత ఇన్నింగ్స్ సున్నా పరుగులకే ముగిసింది. కేవలం ఒకే ఒక్క పరుగు లక్ష్యంతో బరిలోకి దిగిన బంగ్లాదేశ్ కూడా సూపర్ ఓవర్ లో తొలి బంతికే యాసిర్ అలీ వికెట్ కోల్పోయింది. అయితే, అదృష్టం బంగ్లాదేశ్ వైపు ఉండటంతో భారత బౌలర్ వేసిన రెండో బంతి వైడ్ అంపైర్ ప్రకటించారు. దీంతో వైడ్ ద్వారా వచ్చిన ఆ ఒక్క పరుగుతో బంగ్లాదేశ్ %ూ% జట్టు ఉత్కంఠభరితమైన ఈ సెమీ-ఫైనల్‌లో విజయం సాధించి నేరుగా ఫైనల్ బెర్త్ ఖాయం చేసుకుంది. గుర్జప్నీత్ సింగ్ 2 వికెట్లు తీసినా వైభవ్ సూర్యవంశీ (38), ప్రియాన్ష్ ఆర్య (44), జితేష్ (33) బాగా ఆడినా చివరికి సూపర్ ఓవర్‌లో వైడ్ బాల్ రూపంలో వచ్చిన అదృష్టం బంగ్లాదేశ్‌ను గెలిపించింది.

## 6,6,6,6,6,6 సిక్సర్ల సునామీ.. 12 బంతుల్లో 50 రన్స్.. విధ్వంసం సృష్టించిన బ్యాటర్లు





రైజింగ్ స్టార్స్ ఆసియా కప్ 2025లో తొలి సెమీ-ఫైనల్ మ్యాచ్?లో బంగ్లాదేశ్ జట్టు బ్యాటింగ్ చూసి క్రికెట్ అభిమానులు ఆశ్చర్యపోయారు. 18 ఓవర్లు ముగిసేసరికి బంగ్లాదేశ్ స్కోరు 160 మార్కును కూడా దాటదేమో అనిపించింది. కానీ చివరి రెండు ఓవర్లలో బంగ్లా బ్యాట్స్‌మెన్ చూపించిన మెరుపు దాడితో ఆ లెక్కలన్నీ తారుమారు అయ్యాయి. రైజింగ్ స్టార్స్ ఆసియా కప్ 2025లో తొలి సెమీ-ఫైనల్ మ్యాచ్?లో బంగ్లాదేశ్ జట్టు బ్యాటింగ్ చూసి క్రికెట్ అభిమానులు ఆశ్చర్యపోయారు. 18 ఓవర్లు ముగిసేసరికి బంగ్లాదేశ్ స్కోరు 160 మార్కును కూడా దాటదేమో అనిపించింది. కానీ చివరి రెండు ఓవర్లలో బంగ్లా బ్యాట్స్‌మెన్ చూపించిన మెరుపు దాడితో ఆ లెక్కలన్నీ తారుమారు అయ్యాయి. కేవలం చివరి 12 బంతుల్లోనే 50 పరుగులు రాబట్టడంతో బంగ్లాదేశ్ %ూ% జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 194 పరుగుల భారీ స్కోరు సాధించింది. ఈ అనూహ్య విధ్వంసానికి కారణం మెహరూబ్ హసన్ మెరుపు ఇన్నింగ్స్.సాధారణంగా టీ20 క్రికెట్‌లో 19వ ఓవర్ అత్యంత కీలకం. ఈ ఓవర్‌ను వేసిన భారత బౌలర్ నమన్ ధీర్ బంగ్లా బ్యాట్స్‌మెన్ మెహరూబ్ హసన్ చేతిలో దారుణంగా దెబ్బతిన్నాడు. ఈ ఓవర్‌ను మెహరూబ్ సిక్సర్‌తో ప్రారంభించాడు. ఆ తర్వాత మూడవ, నాల్గవ బంతుల్లో వరుసగా మరో రెండు సిక్సర్లు కొట్టాడు. ఐదో బంతిని ఫోర్ కొట్టిన మెహరూబ్, ఆఖరి బంతిని కూడా మళ్లీ సిక్సర్‌గా మలిచాడు. ఈ ఓవర్‌లో మొత్తం 28 పరుగులు వచ్చాయి. 19వ ఓవర్‌లో 28 పరుగులు వచ్చిన తర్వాత, చివరి ఓవర్‌లో కూడా బంగ్లాదేశ్ బ్యాట్స్‌మెన్ ఏమాత్రం తగ్గలేదు. చివరి ఓవర్ బౌలింగ్ చేసిన వైశాఖ్ విజయ్ కుమార్ కూడా భారీగా పరుగులు సమర్పించుకున్నాడు. ఈ ఓవర్‌లో మొత్తం 22 పరుగులు వచ్చాయి. యాసిర్ అలీ రెండు ఫోర్లు, ఒక సిక్సర్ కొట్టగా, చివరి బంతికి మెహరూబ్ హసన్ మళ్లీ సిక్సర్ కొట్టాడు. దీంతో 18 ఓవర్లలో 144 పరుగుల వద్ద ఉన్న బంగ్లాదేశ్ స్కోరు, చివరి రెండు ఓవర్లలో 50 పరుగులు రావడంతో 194 పరుగులకు చేరుకుంది. ఈ భారీ స్కోరు సాధించడంలో ఇద్దరు బంగ్లాదేశ్ బ్యాట్స్‌మెన్లు ముఖ్యపాత్ర పోషించారు. ఓపెనర్ హబీబుర్ రెహమాన్ సోహన్ 46 బంతుల్లో 3 ఫోర్లు, 5 సిక్సర్ల సాయంతో అత్యధికంగా 65 పరుగులు చేసి ఇన్నింగ్స్‌కు స్థిరత్వం అందించాడు. చివరిలో బ్యాటింగ్‌కు వచ్చిన మెహరూబ్ హసన్ కేవలం 18 బంతుల్లోనే 6 సిక్సర్ల సాయంతో అజేయంగా 48 పరుగులు చేసి భారత బౌలర్లను చిత్తుచేశాడు. బంగ్లాదేశ్ బ్యాట్స్‌మెన్ల ధాటికి భారత బౌలర్లు చాలా ఖరీదైన ప్రదర్శన ఇచ్చారు. నమన్ ధీర్ 2 ఓవర్లలో 33 పరుగులు (ఎకానమీ 16.50), వైశాఖ్ విజయ్ కుమార్ 4 ఓవర్లలో 51 పరుగులు, రమన్‌దీప్ సింగ్ 2 ఓవర్లలో 29 పరుగులు సమర్పించుకున్నారు. గుర్జప్నీత్ సింగ్ 2 వికెట్లు తీసినప్పటికీ, అతను కూడా 9.75 ఎకానమీతో 4 ఓవర్లలో 39 పరుగులు ఇచ్చాడు.6,6,6,6,6,6%ూ%సిక్సర్ల సునామీ.. 12 బంతుల్లో 50 రన్స్.. విధ్వంసం సృష్టించిన బ్యాటర్లు రైజింగ్ స్టార్స్ ఆసియా కప్ 2025లో తొలి సెమీ-ఫైనల్ మ్యాచ్?లో బంగ్లాదేశ్ %ూ% జట్టు బ్యాటింగ్ చూసి క్రికెట్ అభిమానులు ఆశ్చర్యపోయారు. 18 ఓవర్లు ముగిసేసరికి బంగ్లాదేశ్ స్కోరు 160 మార్కును కూడా దాటదేమో అనిపించింది. కానీ చివరి రెండు ఓవర్లలో బంగ్లా బ్యాట్స్‌మెన్ చూపించిన మెరుపు దాడితో ఆ లెక్కలన్నీ తారుమారు అయ్యాయి. రైజింగ్ స్టార్స్ ఆసియా కప్ 2025లో తొలి సెమీ-ఫైనల్ మ్యాచ్?లో బంగ్లాదేశ్ జట్టు బ్యాటింగ్ చూసి క్రికెట్ అభిమానులు ఆశ్చర్యపోయారు. 18 ఓవర్లు ముగిసేసరికి బంగ్లాదేశ్ స్కోరు 160 మార్కును కూడా దాటదేమో అనిపించింది. కానీ చివరి రెండు ఓవర్లలో బంగ్లా బ్యాట్స్‌మెన్ చూపించిన మెరుపు దాడితో ఆ లెక్కలన్నీ తారుమారు అయ్యాయి. కేవలం చివరి 12 బంతుల్లోనే 50 పరుగులు రాబట్టడంతో బంగ్లాదేశ్ %ూ% జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 194 పరుగుల భారీ స్కోరు సాధించింది. ఈ అనూహ్య విధ్వంసానికి కారణం మెహరూబ్ హసన్ మెరుపు ఇన్నింగ్స్. సాధారణంగా టీ20 క్రికెట్‌లో 19వ ఓవర్ అత్యంత కీలకం. ఈ ఓవర్‌ను వేసిన భారత బౌలర్ నమన్ ధీర్ బంగ్లా బ్యాట్స్‌మెన్ మెహరూబ్ హసన్ చేతిలో దారుణంగా దెబ్బతిన్నాడు. ఈ ఓవర్‌ను మెహరూబ్ సిక్సర్‌తో ప్రారంభించాడు. ఆ తర్వాత మూడవ, నాల్గవ బంతుల్లో వరుసగా మరో రెండు సిక్సర్లు కొట్టాడు. ఐదో బంతిని ఫోర్ కొట్టిన మెహరూబ్, ఆఖరి బంతిని కూడా మళ్లీ సిక్సర్‌గా మలిచాడు. ఈ ఓవర్‌లో మొత్తం 28 పరుగులు వచ్చాయి. 19వ ఓవర్‌లో 28 పరుగులు వచ్చిన తర్వాత, చివరి ఓవర్‌లో కూడా బంగ్లాదేశ్ బ్యాట్స్‌మెన్ ఏమాత్రం తగ్గలేదు. చివరి ఓవర్ బౌలింగ్ చేసిన వైశాఖ్ విజయ్ కుమార్ కూడా భారీగా పరుగులు సమర్పించుకున్నాడు. ఈ ఓవర్‌లో మొత్తం 22 పరుగులు వచ్చాయి. యాసిర్ అలీ రెండు ఫోర్లు, ఒక సిక్సర్ కొట్టగా, చివరి బంతికి మెహరూబ్ హసన్ మళ్లీ సిక్సర్ కొట్టాడు. దీంతో 18 ఓవర్లలో 144 పరుగుల వద్ద ఉన్న బంగ్లాదేశ్ స్కోరు, చివరి రెండు ఓవర్లలో 50 పరుగులు రావడంతో 194 పరుగులకు చేరుకుంది. ఈ భారీ స్కోరు సాధించడంలో ఇద్దరు బంగ్లాదేశ్ బ్యాట్స్‌మెన్లు ముఖ్యపాత్ర పోషించారు.

## కోల్‌కతా పిచ్ చెత్త.. గౌహతి పిచ్ నా ఫేవరెట్.. కెప్టెన్ పంత్ ఇంకా ఏం చెప్పాడంటే?

భారత్, సౌతాఫ్రికా మధ్య జరుగుతున్న టెస్ట్ సిరీస్‌లో రెండవ మ్యాచ్ రేపటి నుంచి గౌహతిలో ప్రారంభం కానుంది. మొదటి టెస్ట్ కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్‌లో జరిగింది. ఆ మ్యాచ్‌లో సౌతాఫ్రికా 30 పరుగుల తేడాతో గెలిచింది. ఈడెన్ గార్డెన్స్ పిచ్‌పై తీవ్ర విమర్శలు వచ్చాయి. దీంతో గౌహతి పిచ్ కూడా స్పిన్నర్లకు అనుకూలంగా ఉంటుందనే ఊహాగానాలు వినిపిస్తున్నాయి.భారత్, సౌతాఫ్రికా మధ్య జరుగుతున్న టెస్ట్ సిరీస్‌లో రెండవ మ్యాచ్ రేపటి నుంచి గౌహతిలో ప్రారంభం కానుంది. మొదటి టెస్ట్ కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్‌లో జరిగింది. ఆ మ్యాచ్‌లో సౌతాఫ్రికా 30 పరుగుల తేడాతో గెలిచింది. ఈడెన్ గార్డెన్స్ పిచ్‌పై తీవ్ర విమర్శలు వచ్చాయి. దీంతో గౌహతి పిచ్ కూడా స్పిన్నర్లకు అనుకూలంగా ఉంటుందనే ఊహాగానాలు వినిపిస్తున్నాయి. అయితే ఈ విషయంపై భారత కెప్టెన్ రిషభ్ పంత్ ఒక పెద్ద స్టేట్‌మెంట్ ఇచ్చారు. ఈసారి పిచ్ మెరుగ్గా ఉంటుందని తాను ఆశిస్తున్నానని ఆయన ధీమా వ్యక్తం చేశారు.రెండవ టెస్ట్ మ్యాచ్ ప్రారంభానికి ముందు జరిగిన ప్రెస్ కాన్ఫరెన్స్‌లో రిషభ్ పంత్ మాట్లాడారు. "ఈ మైదానం (గౌహతి) నాకు చాలా ఇష్టం అని ముందుగా చెప్పాలనుకుంటున్నాను. నా వన్డే అరంగేట్రం ఇక్కడే జరిగింది. అంతేకాదు టెస్ట్ టీమ్‌కు కెప్టెన్‌గా నా అరంగేట్రం కూడా ఈ మైదానంలోనే మొదలవుతోంది. అందుకే ఈ స్థలం నాకు, అలాగే గౌహతి మొత్తానికి చాలా ప్రత్యేకం. ఎందుకంటే ఇక్కడ తొలిసారి టెస్ట్ మ్యాచ్ జరుగుతోంది" అని పంత్ భావోద్వేగంగా చెప్పారు.పిచ్



గురించి మాట్లాడుతూ.. పంత్ సానుకూలత వ్యక్తం చేశారు. "పిచ్ విషయానికి వస్తే ఈసారి పిచ్ మెరుగ్గా ఉంటుందని నేను అనుకుంటున్నాను.

Printed, Published, Owend by Neeruganti Shashikala& Printed at Sreenivasa Offset Printers D.No 12-73-A, Sai Nagar, Anantapur (Dt)APTEL/RNI NO/2021/81405 & Published at D. NO. 12-73-A, Sai Nagar. Anantapur . ANANTAPUR (Dt).(A.P) Editior Neeruganti Shashikala Cell : 6303427710